



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 217 | శుక్రవారం 30 జనవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## మాది సంస్కరణల ఎక్స్‌ప్రెస్

- రీఫార్మ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్‌లతో ముందుకు
సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదు
- మీడియాతో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

మా ప్రభుత్వం రీఫార్మ్, పెర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్‌లతో దూసుకెళు_ందని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుతం దేశం రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వసాయని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి

- మిగతా 2లో..

## ఖర్గే, రాహుల్ గాంధీతో శశి థరూర్ భేటీ

- మేమంతా ఒకే మాటపై ఉన్నామని భేటీ అనంతరం థరూర్ వెల్లడి
- పార్టీ నాయకత్వంతో అసంతృప్తిగా ఉన్నారన్న ఊహాగానాలకు తెర
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని స్పష్టీకరణ
- చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని థరూర్ ట్వీట్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



సీనియర్ కాంగ్రెస్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్.. పార్టీ నాయకత్వంతో తనకున్న విభేదాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. గురువారం నాడు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైన అనంతరం, తామంతా ఒకే మాటపై ఉన్నామని స్పష్టం చేశారు. ఈ భేటీతో పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల

- మిగతా 2లో..



దేశంలో వీధికుక్కల సమస్య...

### తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

- విచారణలో అన్ని వర్గాల వాదనలు విన్న త్రిసభ్య ధర్మాసనం
- కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాల సంఖ్యపై తప్పుడు లెక్కలున్నాయని ఆందోళన
- కుక్కలను షెల్టర్లకు తరలించాలన్న గత ఆదేశాలను సవరించిన ధర్మాసనం

2లో

## 2027 కల్లా బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ పూర్తి కావాలి

- 2029 నాటికి రూ.1.4 లక్షల కోట్ల ఎన్‌హెచ్ పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- ప్రధాన ఓడరేవులను జాతీయ రహదారులతో అనుసంధానించాలని సూచన
- రాష్ట్రంలో గుంతల్లేని రోడ్ల కోసం ఆధునిక టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- రహదారుల నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి- సూర్య వాస్తవం

రాజధాని ని అనుసంధానించే బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ పనులను 2027 నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు డెడ్‌లైన్ విధించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రూ.42,194 కోట్ల విలువైన పనులను వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టుల పూర్తి విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుతం చేపట్టిన రూ.1.40 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను 2029 నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సరుకు రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా రహదారుల ప్రాజెక్టులు చేపట్టాలని స్పష్టం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ శాఖల ప్రాజెక్టుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళంలోని మూలపేట, విశాఖ, కాకినాడ,

- మిగతా 2లో..



### తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్స్‌గా మారాలి

- భారతీయ విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - సూర్య వాస్తవం

హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లోని భారతీయ విద్యార్థులకు సూచించారు. భారతీయ విద్యార్థుల ఆహ్వానం మేరకు గురువారం యూనివర్సిటీ ప్రాంగణంలో వారు చదువు కుంటున్న స్కూల్‌లో సమా వేశమయ్యారు. ఆ విద్యార్థులు కెరీర్‌ను సాధించేందుకు ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. పలు

- మిగతా 2లో..



ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా

### మెడమల్లి బాలాజీ పేరు సిఫారసు

- బాలాజీ పేరును ఆమోదించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం
- కేంద్రానికి కొలిజియం సిఫార్సు
- ఏపీ హైకోర్టులో 33 మందికి చేరనున్న న్యాయమూర్తుల సంఖ్య

2లో

### జగన్‌కు అధికారం సూట్ కాలేదు

- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు
- అప్పటివరకు దేవుడు కరుణించడని వ్యాఖ్యలు

అమరావతి- సూర్య వాస్తవం



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “జగన్‌కు అధికారం సూట్ కాలేదు” అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు

- మిగతా 2లో..



ఏపీ లిక్కర్ కేసు...

### చెవిరెడ్డికి భారీ ఊరటనిచ్చిన హైకోర్టు

- చెవిరెడ్డికి బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు
- 226 రోజుల జైలు జీవితాన్ని గడిపిన చెవిరెడ్డి
- సజ్జల శ్రీధర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు కూడా బెయిల్

అమరావతి- సూర్య వాస్తవం

వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డికి భారీ ఊరట లభించింది. అక్రమ మద్యం కేసులో చెవిరెడ్డికి ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆయన తో పాటు సజ్జల శ్రీధర్ రెడ్డి,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### బడ్జెట్‌పై రియల్ ఆశలు

3లో

### మూడేళ్ల ముందు నుంచే అభ్యర్థులు

3లో

### కేంద్ర కేబినెట్‌లో నాగబాబు..?

3లో

# మోడి సంస్కరణల ఎక్స్‌ప్రెస్

(మొదటిపేజీ తరువాయి)

దేశ పారిశ్రామిక వర్గాలు లబ్ధిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా దేశం దూసుకెళ్తోందని అన్నారు. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలని చెప్పారు.

**దేశాభివృద్ధే లక్ష్యం..**

దేశాభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. గురువారంలో పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకనుగుణంగా తామూ మారతామని అన్నారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని అన్నారు. అయితే ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు.

## ఖర్గే, రాహుల్ గాంధీతో
# శశి థరూర్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

చర్చకు ముగింపు పలికే ప్రయత్నం చేశారు. పార్లమెంట్ భవనంలోని ఖర్గే ఛాంబర్‌లో దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఉదయం 11:15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో మొదట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. అయితే, చర్చలు ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయన బయటకు వెళ్లిపోవడంతో ఖర్గే, రాహుల్, థరూర్ మధ్య ప్రైవేట్‌గా సంభాషణ కొనసాగింది. మధ్యాహ్నం 1:15 గంటలకు సమావేశం నుంచి బయటకు వచ్చిన థరూర్ ప్రశాంతంగా కనిపించారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, “మా మధ్య సమావేశం జరిగింది. చెప్పాలనుకున్నవన్నీ చెప్పాం. ఇప్పుడు మేమంతా ఒకే మాటపై ఉన్నాం” అని అన్నారు. అనంతరం సోషల్ మీడియాలో స్పందించిన ఆయన, ఈ చర్చలు స్నేహపూర్వకంగా, ఫలప్రదంగా జరిగాయని పేర్కొన్నారు. భారత ప్రజలకు సేవ చేసే క్రమంలో పార్టీ ముందుకు సాగుతున్నప్పుడు నాయకత్వం అంతా ఒకే తాటిపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ పనితీరుపై థరూర్ అసంతృప్తితో ఉన్నారంటూ ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటారా అని మీడియా ప్రశ్నించగా, థరూర్ సానుకూలంగా స్పందించారు. తన నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్రంలో పార్టీకి కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. భేటీ తర్వాత, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా థరూర్ రెండుసార్లు ఐక్యత సందేశాన్ని వినిపించడంతో.. పార్టీలో నెలకొన్న ఊహాగానాలకు ప్రస్తుతానికి తెరపడినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## 2027 కల్లా బెంగళూరు-విజయవాడ
# ఎకనామిక్ కారిడార్ పూర్తి కావాలి

(మొదటిపేజీ తరువాయి)

మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం వంటి ఓడరేవులను జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం సూచించారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ఈ పోర్టులకు సరుకు రవాణా జరిగేలా రోడ్లను నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఖరగ్‌పూర్-అమరావతి, నాగ్‌పూర్-విజయవాడ, రాయ్‌పూర్-అమరావతి వంటి కీలకమైన కారిడార్ల డీపీఆర్‌లను త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 45 వేల కిలోమీటర్ల రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని, వేస్ట్ ప్లాస్టిక్, నానో కాంక్రీట్ వంటి ఆధునిక టెక్నాలజీతో రోడ్లు నిర్మించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా
# మెడమల్లి బాలాజీ పేరు సిఫారసు

**- బాలాజీ పేరును ఆమోదించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం**
**- కేంద్రానికి కొలిజియం సిఫార్సు**
**- ఏపీ హైకోర్టులో 33 మందికి చేరనున్న న్యాయమూర్తుల సంఖ్య**

అమరావతి- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా న్యాయవాది మెడమల్లి బాలాజీ నియామకానికి సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం నిన్న సమావేశమై ఆయన పేరును ఆమోదించింది. ఈ నియామకానికి సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 32 మంది న్యాయమూర్తులు విధులు నిర్వహిస్తున్నారు. కొలీజియం సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే, మెడమల్లి బాలాజీతో కలిపి న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరనుంది.

**మెడమల్లి బాలాజీ - నేపథ్యం**

కడప జిల్లా రాజంపేట మండలం శేషన్నగారిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనరసమ్మ, సుబ్బయ్యనాయుడు దంపతులకు 1972 మే 29న బాలాజీ జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తండ్రి సుబ్బయ్యనాయుడు సహకార సెంట్రల్ బ్యాంకులో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. బాలాజీ పాఠశాల విద్యను రాజంపేటలో పూర్తి చేయగా, తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాలలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించారు. 1998 ఏప్రిల్ 9న బార్‌కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. రాజ్యాంగ సంబంధ అంశాలు, సివిల్, క్రిమినల్, సర్వీస్, కమర్షియల్ కేసుల వాదనలో ఆయనకు విశేష అనుభవం ఉంది. 2004 నుంచి 2006 వరకు అడ్వకేట్ జనరల్ కార్యాలయానికి అనుబంధంగా ఏజీపీగా సేవలు అందించారు. 2018-19 మధ్యకాలంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్టాండింగ్ కౌన్సిల్‌గా

# సర్వం సమస్యలే....!

**- అనంత ఆస్పత్రిలో మరో దారుణం**
**- అడ్మిట్‌లో ఉన్న రోగి వార్డు నుంచి అదృశ్యం**
**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**
**- రంగంలోకి దిగిన టూ టౌన్ పోలీసులు**
**- అయినా కనీస స్పందన లేని సూపరింటెండెంట్**
**- వరుస ఘటనలతో దిగజారుతున్న ఆస్పత్రి ప్రతిష్ట**




అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :

అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో గల ఎం.ఎం వార్డు మూడో యూనిట్ లో అడ్మిట్ అయిన మహమ్మద్ రఫీ(48) అనే రోగి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. పామిడి మండలం వంకరాజు కాలువ గ్రామానికి చెందిన రఫీ అనారోగ్యంతో బుధవారం అనంతపురం ఆస్పత్రిలో చేరారు. గురువారం ఉదయమే రక్త నమూనాలు సేకరించిన సిబ్బంది..వాటిని ల్యాబ్ లో ఇచ్చి రమ్మని రోగి(భార్య) అటెండర్ ను పురమా యించారు. ఆమె పోగలదో లేదోనని ఆందోళనతో రఫీ కూడా వెళ్ళారు.

అప్పటికే ఆమె ముందుకు వెళ్లిపోయి ఉన్నట్లు సమాచారం. ఎటు వెళ్ళాలో దిక్కు తెలియని రఫీ మాయమైనట్లు గుర్తించారు. అతని కోసం కుటుంబ సభ్యులు మధ్యాహ్నం వరకు వెతికినా ప్రయోజనం లేకపోయింది. చేసేది లేక అనంతపురం రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆడ శిశువు మాయమైన ఉదంతం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరవకనే మళ్ళీ అడ్మిషన్ లో ఉన్న రోగి అదృశ్యం కావడం ఆస్పత్రిలో కలకలం రేపింది. వరుసగా జరుగుతున్న ఘటనలతో ఆస్పత్రి ప్రతిష్ట దెబ్బతింటోంది. అయినా సూపరింటెండెంట్ కనీస స్పందన లేకుండా ఉండటంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కొత్తగా బదిలీపై వచ్చిన సూపరింటెండెంట్ తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ, కింది స్థాయి వారిపై వదిలేయడం దుమారం రేపుతోంది. ఆడ శిశువును అమ్మేసిన ఘటన వెలుగు చూసినా ఆస్పత్రి వైపు ఆమె కన్నెత్తి చూడకపోవడంపై అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. తాజాగా వార్డులో ఉండాల్సిన రోగి అదృశ్యం అయినా ఆమె నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంపై రోగి బంధువులు మండిపడుతున్నారు.



**రంగంలోకి పోలీసులు**

విషయం తెలిసిన వెంటనే రెండో పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. రోగి ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. ఆస్పత్రిలోని సీసీ టీవీల దుటేకీలను పరిశీలిస్తున్నారు.

## దేశంలో వీధికుక్కల సమస్య...
# తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**- విచారణలో అన్ని వర్గాల వాదనలు విన్న త్రిసభ్య ధర్మాసనం**
**- కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాల సంఖ్యపై తప్పుడు లెక్కలున్నాయని ఆందోళన**
**- కుక్కలను షెల్టర్లకు తరలించాలన్న గత ఆదేశాలను సవరించిన ధర్మాసనం**

అమరావతి- సూర్య వాస్తవం

దేశవ్యాప్తంగా వీధి కుక్కల నిర్వహణ, ప్రజల భద్రతకు సంబంధించిన సుమోటో కేసులో సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనా×), భారత జంతు సంక్షేమ బోర్డు (ూబౌదీ×) సహా అన్ని వర్గాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన ధర్మాసనం గురువారం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లోగా తమ లిఖితపూర్వక వాదనలను సమర్పించేందుకు అన్ని పక్షాలకు సమయం ఇచ్చింది. విచారణ సందర్భంగా, వీధి కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాల లెక్కల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని జంతు సంక్షేమ బోర్డు కోర్టు దృష్టికి తెచ్చింది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందినవి 76 కేంద్రాలు మాత్రమే ఉండగా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం 883 ఉన్నాయని నివేదికలు సమర్పించాయని తెలిపింది. ఈ లెక్కల్లోని తేడాలపై, నిధుల వినియోగంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. గుర్తింపు కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జంతు సంక్షేమ బోర్డును ఆదేశించింది. ఈ సుమోటో విచారణలో భాగంగా కుక్కల ప్రేమికులు, కుక్కకాటు బాధితులు, జంతు హక్కుల కార్యకర్తల వాదనలను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. యానిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనల అమలు, ప్రజల భద్రత, కుక్కల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం వంటి అంశాలపై ఈ కేసు దృష్టి సారించింది. గతంలో, 2025 ఆగస్టులో జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని మరో ధర్మాసనం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కల న్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ తీర్పుపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రస్తుత త్రిసభ్య ధర్మాసనం ఆ ఉత్తర్వులను సవరించింది. కుక్కలను తరలించే బదులు, నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసి తిరిగి అవే ప్రాంతాల్లో వదిలిపెట్టాలని స్పష్టం చేసింది. తాజాగా వాదనలు ముగియడంతో తుది తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణకు బ్రాండ్
# అంబాసిడర్స్‌గా మారాలి

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై చర్చించిన ఆయన తాను ఎలా విజయం సాధించారో వారికి వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వారికి తెలిపిన ముఖ్యమంత్రి, వారి ప్రతిభ, నెట్ వర్క్‌ను ఉపయోగించి భారతదేశ వృద్ధికి సహకరించాలని కోరారు. హైదరాబాద్, తెలంగాణలో ఉన్న అవకాశాలను, ప్రత్యేకతలను ప్రచారం చేసి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని అన్నారు.

## ఏపీ లిక్కర్ కేసు...
# చెవిరెడ్డికి భారీ ఊరటనిచ్చిన హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటేశ్ నాయుడులకు కూడా బెయిల్ ఇచ్చింది. పాస్ పోర్టులను కోర్టుకు అప్పగించాలని, కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని, విచారణకు సహకరించాలని వీరికి హైకోర్టు షరతులు విధించింది. వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలతో ఈ కేసు నమోదయింది. గత జూన్ 17వ తేదీన చెవిరెడ్డిని బెంగళూరులో సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. 226 రోజుల పాటు చెవిరెడ్డి జైలు జీవితాన్ని గడిపారు. ఈరోజు ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదల కానున్నారు. మరోవైపు, ఇదే కేసులో నిందితులుగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డిలకు నిరాశ ఎదురైంది. వీరు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. “ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది” అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు. 2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. “ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి” అని నిలదీశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. “మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు ‘సిద్ధం’ సభల పేరుతో హడావుడి చేశారు” అని తీవ్రంగా విమర్శించారు. వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని, ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోలేదని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ మళ్లీ గెలవాలంటే ఆయన తన ప్రవర్తన, నైజం మార్చుకోవడమే ఏకైక మార్గమని షర్మిల స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ధనవంతుల ఆస్తిగా బంగారం మారుతుందా



పెరుగుతున్న బంగారం ధరలు సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తున్నాయ్. బంగారం సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయి ధనవంతుల ఆస్తిగా మారే సమయం వస్తుందని ఋషి బ్రహ్మంగారు సంవత్సరాల క్రితం అంచనా వేశారన్నది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మాట. బంగారం ధరల ఈ పెరుగుదల ఇంకా ఎంతకాలం కొనసాగుతుంది? ఈ పెరుగుదల వెనకున్న కారణాలేంటి ? ప్రస్తుతం బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితమేనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.బంగారం ధరలు సామాన్యులకు అందనంతగా పెరుగుతున్నాయని బ్రహ్మంగారు చాలా కాలం క్రితమే అంచనా వేశారు.భారతీయ సమాజానికి బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు ఇది సంప్రదాయం, విశ్వాసం , శుభంతో కూడా ముడిపడి ఉంది. “ బంగారం ఎప్పుడూ దుమ్ముగా మారదు “ అని ఒక సామెత ఉంది. అందుకే ప్రజలు బంగారాన్ని కేవలం ఆభరణాలుగా లేదా లోహంగా మాత్రమే కాకుండా పెట్టుబడిగా మన్నికైన ఆస్తిగా కూడా చూస్తారు. శతాబ్దాలుగా బంగారాన్ని సాంప్రదాయ ఆర్థిక వస్తువుగా పరిగణిస్తున్నారు. భారతీయ సంప్రదాయం, హిందూ సంస్కృతిలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మంగళసూత్రాలు, గాజులు ధరించడం భారతీయ వివాహిత మహిళల విశ్వాసం. ఇటీవల బంగారం ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.బంగారం మెరుపు ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది, కానీ ఈ రోజుల్లో, దాని ధరలు నిరంతరం పెరుగుతుండటం చర్చనీయాంశంగా మారుతోంది. బంగారం ధరలు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టిస్తున్నాయి. కానీ బంగారం సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయి ధనవంతుల సొత్తుగా మారే సమయం వస్తుందని బ్రహ్మంగారు సంవత్సరాల క్రితం అంచనా వేశారట. ప్రస్తుత బంగారం ధరను చూస్తే, బ్రహ్మంగారు మాటలు ఇప్పుడు చాలావరకు నిజమయ్యాయనే చెప్పుకోవాలేమోచాలా సంవత్సరాల క్రితం కాలజ్ఞానం రాసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దక్షిణ భారతదేశానికి గొప్ప జ్ఞాని , దార్శనికుడిగా భావిస్తారు. బంగారం ధరతో సహా ఆయన అంచనాలు చాలా క్రమంగా నిజమవుతున్నాయి. బంగారం ధర చాలా పెరుగుతుందని, మహిళలు బంగారానికి బదులుగా ఇతర, చౌకైన పదార్థాలతో తయారు చేసిన నగలను ధరించడం ప్రారంభిస్తారని బ్రహ్మంగారు ముందే అంచనావేశారు. అప్పట్లో ఇది సాధ్యమయ్యేపనేనా? ఇదొక ఊహ మాత్రమే అనిపించినా ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే అలానే ఉంది. బంగారం కొనుగోళ్లు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. పెరుగుతున్న బంగారం ధరలు ఇప్పుడు వివాహాలు, పండుగలు , సాంప్రదాయ షాపింగ్‌పై ప్రభావం చూపుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా, ప్రజలు ఇప్పుడు తక్కువ బరువు లేదా ఇతర లోహాలతో తయారు చేసిన ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారు. బంగారం ధర పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం, 24 క్యారెట్ల బంగారం ధర ?1,62,100, 22 క్యారెట్ల బంగారం ధర ?1,48,600, 18 క్యారెట్ల బంగారం ధర ?1,21,610. నగరం , రోజును బట్టి ధరల్లో చిన్న చిన్న మార్పులుంటాయపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో భవిష్యత్ గురించి చాలా అంశాలు పద్యాలు, వచనాల రూపంలో చెప్పారు. అయితే బంగారం గురించి నేరుగా, స్పష్టంగా ధరలు పెరగడం గురించి ప్రత్యేకంగా లేదనే వాదనలు ఉన్నాయి. వాస్తవానికి బంగారం, ధరలుఅమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధానాలు స్టాక్ మార్కెట్‌లో అనేక ఒడిదొడుకులకు కారణమయ్యాయి. ఫలితంగా, పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి లోహాలపై పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నారు.వెనెజ్వెలా అధ్యక్షుడు నికోలస్ మదురో నిర్బంధం తర్వాత బంగారం ధరలు పెరిగాయి. అలాగే, ఇరాన్ నిరసనకారులను హింసాత్మకంగా అణచివేస్తున్నారంటూ ట్రంప్ ఆ దేశ ప్రభుత్వంపై బెదిరింపులకు దిగారు. గ్రీన్‌లాండ్ స్వాధీనం గురించి కూడా ప్రస్తావించారు.సుంకాలు విధిస్తామంటూ యూరోపియన్ యూనియన్ దేశాలపై కూడా ఆయన బెదిరింపులకు దిగారు. వైట్‌హౌస్ నుంచి కొనసాగుతున్న ఈ అనిశ్చితి మార్కెట్లను భయాందోళనకు గురిచేస్తోంది.చైనాతో వాణిజ్య ఒప్పందంపై సంతకం చేస్తే 100 శాతం సుంకాలు విధిస్తామంటూ గత శనివారం డోనల్డ్ ట్రంప్ కెనడాను హెచ్చరించారు. అయితే, తమకు అలాంటి ఉద్దేశం లేదని కెనడా ఆ తర్వాత పేర్కొంది.ఇవన్నీ పెట్టుబడిదారులను భయాందోళనకు గురిచేశాయి. ప్రపంచంలో ఏవైనా యుద్ధాలు, దురాక్రమణ, రాజకీయంగా భారీ ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో ప్రజలు తమ డబ్బును స్టాక్ మార్కెట్ లేదా అలాంటి ఇతర ప్రమాదకరమైన ఆస్తుల నుంచి వెనక్కుతీసుకుని.. బంగారం వంటి సంప్రదాయ, సురక్షిత ఆస్తులవైపు మళ్లించేందుకు మొగ్గుచూపుతారు.ఈ అనిశ్చితి, ప్రపంచ రాజకీయ ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గుచూపారు. ఈ మొగ్గు బంగారం డిమాండ్‌ను పెంచడంతో పాటు ధరలు వేగంగా పెరగడానికి కారణమైంది.అలాగే, 2025లో ట్రంప్ చాలా దేశాలపై సుంకాలు విధించిన సమయంలోనూ పెట్టుబడిదారులు “సురక్షిత పెట్టుబడులకు” మళ్లారు. ఫైనాన్షియల్ మార్కెట్లు నష్టాల బాటపట్టినా కూడా తమ పెట్టుబడుల విలువ తగ్గకుండా నిలుపుకునే ఆస్తులను “సురక్షిత పెట్టుబడులు” (సేఫ్ హెవెన్స్)గా వ్యవహరిస్తారు. క్లిష్టతర పరిస్థితుల్లోనూ వీటి విలువ పెరుగుతుంటుంది. సాధారణంగా, అమెరికన్ డాలర్ బలహీనపడితే.. బంగారం ధరలు పెరుగుతాయి.

ఎందుకంటే, బంగారం క్రయవిక్రయాలు డాలర్లలో జరుగుతాయి. డాలర్ బలహీనపడితే, ఇతర దేశాల్లో బంగారం ధరలు తగ్గుతాయి. కాబట్టి, కొనుగోళ్లు పెరుగుతాయి. ఇది డిమాండ్‌ను పెంచడంతో పాటు ధరలనూ పెంచుతుంది.ద్రవ్యోల్బణం, లేదా ఆర్థిక అనిశ్చితి కారణంగా డాలర్ బలహీనపడుతుంటుంది. అలాంటి సమయాల్లో, ప్రజలు బంగారాన్ని సురక్షిత మార్గంగా భావిస్తారు.వాటికితోడు.. బలహీనమైన డాలర్, అమెరికాలోని తక్కువ వడ్డీరేట్లతో కలిపి బంగారంపై పెట్టుబడులు పెట్టడం తక్కువ రిస్క్ కలిగిస్తుంది. డాలర్ నుంచి దూరం జరగడమే బంగారం ధర పెరుగుదలకు దారితీసినట్లు అనలిస్టులు భావిస్తున్నారు.యెన్(జపాన్ కరెన్సీ)ను బలపరచడంలో అమెరికా, జపాన్ ప్రయత్నాలతో డాలర్ బలహీనపడింది. బలహీనపడిన డాలర్ విదేశీ కొనుగోలుదారులకు బంగారం ధరలను తగ్గిస్తుంది. ఎందుకంటే, క్రయవిక్రయాలు డాలర్లలో జరుగుతాయి కాబట్టి. అందువల్ల, ప్రపంచవ్యాప్తంగా బంగారం కొనుగోళ్లు పెరిగాయి.

# బడ్జెట్‌పై రియల్ ఆశలు

**ముంబై – సూర్య వాస్తవం**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2026ను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్న తరుణంలో, రియల్ ఎస్టేట్ రంగం మరోసారి భారీ అంచనాలు పెట్టుకుంది. పుంజుకుంటున్న ప్రీమియం హౌసింగ్ డిమాండ్, మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి, పెరుగుతున్న నిర్మాణ వ్యయాలతో, పరిశ్రమ సమస్యలు పరిష్కరించగల, పర్మిషన్స్ వేగవంతం చేయగల, విస్తరిస్తున్న రంగానికి అనుగుణంగా చేపట్టే సంస్కరణల బడ్జెట్ కోసం రియల్ ఎస్టేట్ రంగం ఎదురు చూస్తోంది. గృహ రుణ పన్నుపై ఉపశమనం కోరుకునే గృహ కొనుగోలుదారుల నుంచి పరిశ్రమ హోదా, వేగవంతమైన అనుమతులను కోరుతున్న డెవలపర్‌ల వరకు, భారతదేశ పట్టణ వృద్ధికి సంబంధించిన తదుపరి దశను రూపొందించడానికి బడ్జెట్ 2026 ఒక కీలకమైన క్షణంగా భావిస్తున్నారు. భారతీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇటీవలి త్రైమాసికాల్లో గణనీయమైన వృద్ధిని ప్రదర్శించింది, దీనికి బలమైన తుది-వినియోగదారుల డిమాండ్, పెరుగుతున్న ఆకాంక్షలు, మౌలిక సదుపాయాలలో స్థిరమైన ప్రభుత్వ పెట్టుబడి కారణమయ్యాయి. అయినప్పటికీ, సవాళ్లు కొనసాగుతున్నాయి. కొనుగోలు దారులలో ఎక్కువ మందికి ఆర్థిక వెసులుబాటు ఒక అడ్డంకిగా ఉంది, అయితే డెవలపర్లు ఫైనాన్సింగ్ ఖర్చులు, నియంత్రణ జాప్యాలు, పెరుగుతున్న ఇన్‌పుట్ ధరలతో ఇబ్బంది పడుతున్నారు.పాధి కల్పన, ఉఆఖలో ఈ రంగం పాత్ర బలమైన ముద్ర వేస్తోంది. అందుకే సరైన గుర్తింపును కోరుతుందని పరిశ్రమ లీడర్లు వాదిస్తున్నారు. రియల్ ఎస్టేట్ అధికారికంగా పరిశ్రమ హోదాను మంజూరు చేయాలనే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ . దీన్ని నెరవేర్చాలని కోరుతున్నారు. ఇది చౌకైన వ్యవస్థీకృత నిధులను అన్‌లాక్ చేస్తుంది. నియంత్రణ పర్యవేక్షణను క్రమబద్ధీ కరిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో సరసమైన గృహాల విస్తరించడానికి చాలా స్కోప్ ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్ 2, టైర్ 3 నగరాల్లో భూమి, నిర్మాణ ఖర్చులను ప్రస్తుత ధరల పరిమితులు ఇకపై ప్రతిబింబించవని డెవలపర్లు వాదిస్తున్నారు, ఇక్కడ గృహ డిమాండ్ పెరుగుతోంది కానీ అధికారిక ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయని అంటున్నారు. ప్రీమియం, లగ్జరీ హౌసింగ్ వైపు పెరుగుతున్న డిమాండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించే మరొక ధోరణి. అనేక మార్కెట్లలో మిడ్-ప్రీమియం, హై-ఎండ్ విభాగాలు సరసమైన గృహాలను అధిగమిస్తుండటంతో, డెవలపర్లు సంస్థాగత పెట్టుబడి, దీర్ఘకాలిక మూలధన ప్రవాహాలకు మద్దతు ఇచ్చే విధానాలను కోరుకుంటున్నారు. సౌకర్యవంతమైన వర్క్‌స్పేస్ విభాగంలో, 315 వర్క్ అవెన్యూ వ్యవస్థాపకుడు మానస్ మెహ్రోత్రా, కోవర్కింగ్ సేవలకు, ముఖ్యంగా స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలకు రాయితీ, స్లాబ్ ఆధారిత ఊూ రేట్ల కోసం పిలుపునిస్తున్నారు. ఇంటీరియర్ ఫిట్-అవుట్‌లపై బ్లాక్ చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తొలగించాలని, కోవర్కింగ్ చెల్లింపులపై 10 శాతం ఞూ హేతు బద్ధీకరణను కూడా ఆయన కోరుకుంటున్నారు. భారతదేశ కోవర్కింగ్ పర్యావరణ వ్యవస్థను స్కేల్ చేయడానికి మెరుగైన నగదు ప్రవాహ నిర్వహణ, సంస్థాగత ఫైనాన్స్‌కు ప్రాముఖ్యత చాలా అవసరం అని అంటున్నారు. భారతదేశం రియల్ ఎస్టేట్ రంగం టైర్ 2కు విస్తరణ తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నందువ గృహ డిమాండ్‌ను నిర్మాణాత్మకంగా పెంచడానికి బడ్జెట్ 2026 ఒక అవకాశం అని ఖీఇం ఇండియా అఖా ప్రవీణ్ శర్మ అన్నారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా స్థిరమైన సరసమైన గృహ మద్దతు, మరింత ఆచరణాత్మక గృహ రుణ పన్ను ప్రయోజనాలు, వేగవంతమైన ఆమోదాల అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు.గృహ డిమాండ్ మాత్రమే కాదు, రాబోయే దశాబ్దంలో భారతదేశ వృద్ధిని నిర్వచించే విస్తృత పట్టణ పరివర్తన కూడా ప్రమాదంలో ఉంది. దాదాపు 250 అనుబంధ పరిశ్రమలకు రియల్ ఎస్టేట్ ఇంధనంగా పనిచేస్తుండటంతో, మద్దతు ఇచ్చే, ఊహించదగిన, సంస్కరణ-ఆధారిత బడ్జెట్ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలోపేతం చేయగలదని, స్థోమతను మెరుగు పరచగలదని, భారతదేశ రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను మరింత ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ ప్రాతిపదికన ఉంచగలదని పరిశ్రమ నాయకులు వాదిస్తున్నారు.




# మూడేళ్ల ముందు నుంచే అభ్యర్థులు

**కడప – సూర్య వాస్తవం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ముందుగా కడప జిల్లాలో పట్టు మళ్లీ పెంచుకునే ప్రయత్నంలో పడ్డారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ గెలిచింది. మొత్తం పది నియోజకవర్గాలుండగా అందులో మూడింటిలోనే విజయం సాధించడం జగన్ పై ఉన్న వ్యతిరేకతకు కారణమయింది. అయితే కడప జిల్లాలో ఓటమికి అనేక కారణాలున్నాయి. వాటిని ఒక్కొక్కటిగా తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో ఈసారి కొత్త ట్రెండ్ కు తెరలేపుతున్నారు. మైదుకూరు నియోజకవర్గం అంటే తొలి నుంచి కాంగ్రెస్ తర్వాత వైసీపీకి బలం ఉన్న ప్రాంతం. అక్కడ ఓటు బ్యాంకు ఎక్కువగా యాంటీ టీడీపీ ఉన్నట్లు అనేక ఫలితాలు వెల్లడించాయి.అయితే 2024 ఎన్నికల ఫలితాలు మాత్రం వైసీపీని దెబ్బతీశాయి. ఇందులో మరొక కోణం కూడా ఉంది. అదే సామాజికవర్గం కోణం. మైదుకూరు నియోజకవర్గంలో మొదటి నుంచి రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికవుతూ వస్తున్నారు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం తొలిసారి యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత పుట్టాసుధాకర్ యాదవ్ కు మైదుకూరు ప్రజలు అండగా నిలిచారు. 1955లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ పదిహేను సార్లు ఎన్నికలు జరిగితే పధ్నాలుగు సార్లు రెడ్డి సామాజికవర్గం నేతలే ఎన్నికయ్యారు. అయితే మొన్నటి ఎన్నికల్లో రెడ్డి యేతర సామాజికవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి రికార్డు బ్రేక్ చేశారు. బీసీల్లోనూ యాదవులు ఎక్కువగా ఉండటంతో అక్కడ గెలుపు సాధ్యమయిందిదీంతో వచ్చే ఎన్నికల్లోనూ జగన్ యాదవ సామాజికవర్గానికి చెందిన నేతకే టిక్కెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కడప పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్క బీసీకి కూడా టిక్కెట్ ఇవ్వకపోడం ఓటమికి కారణంగా జగన్ గుర్తించారు. కడప పట్టణ నియోజకవర్గం మాత్రం ముస్లిం మైనారిటీలకు ఇస్తూ వస్తున్నారు. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో రెడ్డి సామాజికవర్గానికే కేటాయిస్తూ వస్తున్నారు. దీంతో ఈ సారి ఆ విధానాన్ని మార్చి మైదుకూరులో బీసీని పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో జగన్ ఉన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న రమేష్ యాదవ్ ను ఈసారి మైదుకూరు నుంచి పోటీ చేయించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నారని తెలిసింది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా అదే నియోజకవర్గం పరిధిలో ఉండటంతో ఈ సారి ముందుగానే అక్కడ అభ్యర్థిని జగన్ ఫిక్స్ చేశారని, రమేష్ యాదవ్ కు కూడా చెప్పడంతో ఆయన మైదుకూరు నియోజక వర్గంపై ఫోకస్ పెట్టారట.



# కేంద్ర కేబినెట్‌లో నాగబాబు..?

**విజయవాడ – సూర్య వాస్తవం**

ఏపీలోశరవేగంగా రాజకీయాలు మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. రాజకీయంగా పట్టు బిగించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ ఆ పార్టీకి ఎంత మాత్రం అవకాశం ఇవ్వకూడదని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. అయితే పాలనా పరంగా చంద్రబాబు బిజీగా ఉండగా.. కూటమికి రాజకీయ రక్షణగా పవన్ కళ్యాణ్ ఉంటున్నారు. అందుకే విదేశీ పర్యటనలతో పాటు పెట్టుబడుల అన్వేషణ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం వంటి అంశాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు చంద్రబాబు. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం తన గ్రామీణ శాఖలతో పాటు రాజకీయ పరమైన అంశాలకు పరిమితమవుతున్నారు. ఇటువంటి తరుణంలో పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన కొనసాగుతుండడం అనేక రకాల చర్చ నడుస్తోంది. ఈరోజు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు రైల్వే శాఖ మంత్రి వైష్ణవును కలుసుకోనున్నారు పవన్. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల ను పూర్తి చేయడం, కూటమిపరంగా రాజకీయ అంశాలపై కీలక చర్చలు జరుపుతారని తెలుస్తోంది.ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతాయి. అయితే ఆ నాలుగు స్థానాలు టిడిపి కూటమికి దక్కుతాయి. గతంలో రెండు సార్లు రాజ్యసభ పదవులకు ఖాళీ ఏర్పడింది. టిడిపి తో పాటు బిజెపి ఆ పదవులను దక్కించుకుంది. జనసేనకు వివిధ సమీకరణలో భాగంగా చాన్స్ లేకుండా పోయింది. జనసేనకు ఇంతవరకు రాజ్యసభ ప్రాతినిధ్యం లేదు. ఈసారి రాజ్యసభ సీటుతో పాటు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తో ఇదే విషయం చర్చిస్తారని తెలుస్తోంది. రాజ్యసభ పదవితో పాటు కేంద్ర మంత్రి పదవి తమ పార్టీకి ఇవ్వాలన్న ప్రతిపాదన పెట్టనున్నట్లు సమాచారం.ఒకవేళ జనసేనకు రాజ్యసభ తో పాటు మంత్రి పదవి వస్తే ఎవరికి ఇస్తారు అన్నది ఇప్పుడు ప్రశ్న. ఇప్పటికే జనసేనకు ఇద్దరు లోక్సభ సభ్యులు ఉన్నారు. మచిలీపట్నం నుండి వల్లభనేని బాలశౌరి ఉన్నారు. కేంద్ర క్యాబినెట్లో జనసేనకు అవకాశం ఇస్తే ఆయన పేరును పరిశీలించే అవకాశం ఉంది. అయితే మెగా బ్రదర్ నాగబాబుకు కేంద్ర రాజకీయాలు అంటే ఇష్టం. రాజ్యసభ ద్వారా పెద్దల సభలో అడుగు పెట్టాలని ఆలోచన ఉండేది. ఆ ఛాన్స్ రాకపోయేసరికి సీఎం చంద్రబాబు గత ఏడాది నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటామని ప్రకటించారు. అయితే ఎమ్మెల్సీ అయ్యారు కానీ ఏడాది అవుతున్న మంత్రి వర్గంలోకి తీసుకోలేదు. అయితే ఇప్పుడు జనసేనకు రాజ్యసభ పదవి ఇచ్చి కేంద్ర క్యాబినెట్లో ఛాన్స్ ఇస్తే నాగబాబుని పంపిస్తారని ప్రచారం నడుస్తోంది. దానిపై కూడా పవన్ కళ్యాణ్ హోం శాఖ మంత్రి అమిత్ షా తో చర్చిస్తారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో చూడాలి



# కూటమిది వీరబాదుడు ప్రభుత్వం

## - నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దంచుడు ప్రభుత్వంగా, బాదుడు ప్రభుత్వంగా, వీర బాదుడు ప్రభుత్వంగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఏరు దాటినంతవరకు ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అనే విధంగా రాష్ట్రంలో కూటమిపాలన తయారైందని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వం దంచుడు ప్రభుత్వంగా, వీర బాదుడు ప్రభుత్వంగా తయారైందని, తాము అధికారంలోకి వస్తే చార్జీలు గాని, పనులు గాని పెంచనే పెంచమని, ఇంకా వీలైతే తగ్గిస్తామని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ప్రజలకు హామీ ఇచ్చాయి. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్లేటు ఫిరాయించడం దురదృష్టకరం.

కూటమి పార్టీలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అనేక రూపాలలో బాదుడు కార్యక్రమం చేస్తోంది

1. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15 485 కోట్ల రూపాయల అదనపు భారము విద్యుత్ వినియోగదారులపై మోపింది.
2. వాహనాలపై లైఫ్ టాక్స్ పై 10% రహదారి భద్రతా సెస్సు.
3. ఒక్కొక్క మద్యం బాటిల్ పై అదనంగా పది రూపాయలు. ఏడాదికి 1391 కోట్ల రూపాయల అదనపు భారము మందుబాబులపై.
4. ఏపీ లాటరీ ద్వారా 3000 కోట్ల రూపాయలు.
5. ఆన్లైన్ గేమింగ్ పై పన్ను ద్వారా 1400 కోట్ల రూపాయలు.
6. స్థానిక సంస్థల వినోద్ పన్ను ద్వారా 2300 కోట్ల రూపాయలు
7. రెండు, మూడు స్థాయిల్లో అమ్మకంపై వ్యాట్ ద్వారా 1300 కోట్ల రూపాయలు
8. వృత్తి పన్ను పెంపు ద్వారా 400 కోట్ల రూపాయలు.
9. ఎస్జిఎస్టిపై ఒక శాతం సెస్సు ద్వారా 4700 కోట్ల రూపాయలు.

కోడలికి బుద్ధి చెప్పి అత్తతెడ్డు నాకింది అన్న సామెతను కూటమి ప్రభుత్వం జ్ఞాపకం చేస్తోంది అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. బాదుడు కార్యక్రమం ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బాదు డు కార్యక్రమం ద్వారా బుద్ధి చెబుతారని తులసి రెడ్డి హెచ్చరించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ గౌడ్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు పాల్గొన్నారు.

# విభజన చట్టంలో హామీలను అమలు చేయాలి

- రాయలసీమ జిల్లాలకు వెనుకబడిన ప్రాంతంగా ఇస్తున్న రూ.50 కోట్ల పునర్ ప్రారంభించాలి
- కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి
- బెంగళూరు నుండి కడపకు రైల్వే లైన్ పూర్తి చేయాలి



**పులివెందుల– సూర్య వాస్తవం :** ఎంపీ అవినాష్ రెడ్డిపై విషయాలు పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిపేలా చూడాలని వెనుకబడల ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ,ఏఐసీసీ కోఆర్డినేటర్ సత్తార్, బీఎస్పీ కడప జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి సిఎస్. ఆంజనేయులు, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ఎంపీ కి పులివెందుల క్యాంప్ కార్యాలయంలో వినతి ఇవ్వడం జరిగింది..అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించడానికి చేసిన చట్టం–2014 అదే సంవత్సరం జూన్ 2 నుండి అమల్లోకి వచ్చింది. విడిపోయిన ఆంధ్రప్రదేశ్కు రాజధాని లేదు. విశాఖపట్నం నగరంలో గల పరిశ్రమలు మినహాయిస్తే మిగిలిన రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నది,అనేక జిల్లాలు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి, విభజన చట్టం ద్వారా నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చి ఉన్నారు. హామీల అమలుకు పార్లమెంటు వేదికగా చర్చ జరగాలని, విభజన చట్టం–2014 సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు బుందేర్ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి,కానీ కేవలం మూడేళ్ల పాటు ఒక్కొక్క జిల్లాకు 50 కోట్లు ఇచ్చి ఆ తరువాత ఆపేశారు మరల దాన్ని అమలు చేయాలని అత్యంత వెనుకబడిన రాయల సీమలో గల కడప జిల్లాలో సమగ్ర భారీ ఉక్కు కర్మాగారం సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలి, బెంగళూరు నుండి కడప రైల్వే లైన్ అమరావతి వరకు పొడిగించాలి. పూర్తి కొరకు తక్షణం నిధులు మంజూరు చేయడానికి కృషి చేయాలని, అత్యంత వెనుక బడిన అనంతపురంలో ఎయిమ్స్ తరహా మెడికల్ కాలేజీని ప్రారంభించాలి. ఈ విధంగా విభజన చట్టంలో సుమారు 14 లక్షల కోట్ల రూపాయలు విలువైన అంశాలను పొందుపరచడం జరిగింది. విభజన చట్టంలో అమలు చేయవలసిన పై అంశాలు పరిశీలిస్తే ఈ పది సంవత్సరాల కాలంలో ఐదు కోట్ల నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. కావున ఇప్పటికైనా వీటిని పూర్తి చేయడానికి ప్రతి బడ్జెట్లో రెండు లక్ష కోట్లు కేటాయించి, నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలని, ఆ విధంగా ఈ రాష్ట్రానికి న్యాయం చేస్తారని నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్ని చేకూర్చా రని, పార్లమెంటు సభ్యులందరూ పార్టీలకతీతంగా పార్లమెంటులో మాట్లాడి సాధించాలని కోరారు..

# జిల్లా కలెక్టర్ని కలిసిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



**డోన్ – సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన మౌలిక వసతులపై సవివరంగా చర్చించారు. డోన్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన రోడ్ల అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు సమర్ధవంతంగా, పారదర్శకంగా వినియోగించ బడేలా నిరంతర పర్యవేక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్, కొన్ని కీలక అభివృద్ధి పనులకు తక్షణమే మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# జాయింట్ కలెక్టర్ సుడిగాలి పర్యటన






**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో గురువారం నూతన అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ సుడిగాలి పర్యటన చేయడం జరిగింది. చెర్లోపల్లి గ్రామంలో 290 సర్వే నెంబర్లు మూడు ఎకరాలు ఇదివరకే 3 స్టార్ హోటల్ నిర్మించుటకు ప్రతిపాదనలు పంపించిన విషయమై స్థల పరిశీలన అదేవిధంగా రాయచోటి మండలం ముందు నూతన బస్టాండ్ నిర్మాణం కొరకు సర్వేనెంబర్ 997 నందు ఐదెకరాల స్థల పరిశీలన మరియు రాయచోటి మండలంలో ఏపీ ఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ కొరకు సిబ్యాల గ్రామం సర్వేనెంబర్ 1896 బ్లాక్ నెంబర్ నందు సేకరించబోతున్న 470 ఎకరాల స్థల పరిశీలన,ఇదివరకే అబ్బవరం గ్రామం నందు ఎంఐజి లేఔట్ ఏర్పాటు చేసి ఉండగా మరల 20 ఎకరాల భూసేకరణ కొరకు స్థల పరిశీలన చేశారు. వీరితోపాటురాయచోటి మండల తహసీల్దార్ నరసింహ కుమార్ అలాగే మండల సర్వే, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గ్రామ సర్వేలు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# క్యాట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య విద్యార్థులు



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల స్థానిక ఆర్టిఓ ఆఫీస్లోని శ్రీ చైతన్య పాఠశాలలో క్యాట్ –2025 పోటీ పరీక్ష ఫలితాలలో లెవెల్ –2 ఎంపికైన 84 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారాని ప్రిన్సిపాల్ ఎస్. ఓబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏ జి ఎమ్ రమణయ్య మాట్లాడుతూ స్థానిక పులివెందుల శ్రీ చైతన్య పాఠశాల నుంచి నాలెడ్జ్ అసెస్మెంట్ –25 కు హాజరైన విద్యార్థులలో 84మంది లెవెల్ –2 కు ఎంపికై ప్రతిభ కనబరిచారాని తెలిపారు.వీరిలో 11 మంది విద్యార్థులు నగదు బహుమతి సాధించారు, 73 మంది విద్యార్థులు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ సాధించారని ఏ.జి.యం రమణయ్య తెలిపారు. రమణయ్య మాట్లాడుతూ ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాదించాలని చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంశించారు. ఇంకా రమణయ్య మాట్లాడుతూ ఈ ఫలితాలకు శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో –సి –బ్యాచ్ వంటి పటిష్టమైన ప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్ అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు కారణమని తెలిపారు. ప్రిన్సిపాల్ ఓబయ్య మాట్లాడుతూ ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో –ఆర్డినేటర్ మురళీధర్, డీన్ వరదరాజులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకట నాగిరెడ్డికి నివాళులర్పించిన మాజీ మంత్రి బుగ్గన, కాగంటి శ్రీదేవి




**ప్యాపిలి – సూర్య వాస్తవం :** ప్యాపిలి మండలం చంద్రపల్లె గ్రామానికి చెందిన జిల్లా టీవీ9 రిపోర్టర్ జొన్నగిరి యల్ల నాగిరెడ్డి తండ్రి, సర్పంచ్ సరోజమ్మ భర్త, జొన్నగిరి వెంకట నాగిరెడ్డి(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మృతి చెందిన వెంకట నాగిరెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.వారి వెంట బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన. లాయర్ నాగభూషణంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, డోన్ జడ్పిటిసి బద్దెల రాజ్ కుమార్,లాయర్ నాగ భూషణం రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, దినేష్ గౌడ్, సోమేశ్ యాదవ్, బోరెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి, బోరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైస్ సర్పంచ్ చిట్టి రెడ్డి, సిద్ధన గట్టు చంద్రశేఖర్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, లాయర్ విశ్వనాథరెడ్డి, నేరేడుచర్ల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు




**పామిడి –సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలో పురాతన అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో విష్ణుసాహస్రనామ ఆవిర్భావ దినోత్సవం (భీష్మ ఏకాదశి ) సందర్భంగా అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి, ఆలయ ప్రాకారఉత్సవం ఉత్సవం చేశారు. మహమంగళ హారతి గావించి తీర్థ, ప్రసాదాలు అందించారు. భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరకా ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ



**వేముల –సూర్య వాస్తవం :** వేముల మండలంలోని రాచకుంటపల్లి గ్రామానికి చెందిన మరకా ప్రకాష్ ఈ నెల 20న ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం రాచకుంట పల్లె గ్రామంలోనీ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా ప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని మృతుడు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాంబశివరెడ్డి, జడ్పిటిసి భయపరెడ్డి, మరక శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ ప్రాసంగికమైన గాంధీ

**- డా. యం. సురేష్ బాబు**



**మ**హాత్మా గాంధీ ప్రపంచవ్యాప్తంగా "మహాత్ముడు" లేదా "మహానుభావుడు"గా గౌరవింపబడుతూ, నిర్భయమైన, నిస్వార్థమైన, శాంతియుత జీవన తత్వంతో ఆధునిక చరిత్రలో అత్యంత ప్రభావశీల వ్యక్తులలో ఒకరిగా నిలిచారు. సంత్ స్వభావం కలిగిన రాజ నాయకుడు, విప్లవ నాయకుడు, రచయిత, సామాజిక సంస్కర్తగా గాంధీజీ బహుముఖ వ్యక్తిత్వం తరతరాల ప్రజలకు ప్రేరణనిస్తోంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషించడమే కాక, అహింసాత్మక పౌరహక్కులు, సామాజిక సంస్కరణలను ప్రోత్సహించిన ప్రపంచవ్యాప్త ఉద్యమాలకు పునాది వేసింది. సత్యాన్వేషణే జీవిత లక్ష్యంగా గాంధీ జీవిస్తూ, సిద్ధాంతం మరియు ఆచరణ మధ్య గీతను తొలగించి, సత్యం అహింసలను తన వ్యక్తిగత జీవితం రాజకీయ కార్యాచరణకు మార్గదర్శక సూత్రాలుగా మార్చారు. స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం కోసం గాంధీ ప్రతిపాదించిన ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలకు నాంది పలికాయి ఆయనకు శాశ్వతమైన అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టాయి. దీనికి ప్రతీకగా 2022 డిసెంబర్ 15న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గాంధీ విగ్రహం ఆవిష్కరించబడింది. ఈ స్మారకం గాంధీ పరిరక్షించిన సార్వత్రిక విలువలకు వాటిని కాపాడుకోవాల్సిన నిరంతర బాధ్యతకు గుర్తుగా నిలుస్తుంది. కాలక్రమేణా గాంధీయ సిద్ధాంతాలు విద్యా, మేధో, రాజకీయ, సామాజిక ఆర్థిక రంగాలలో విశేష ఆసక్తిని రేకెత్తించాయి. మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్, హింద్ స్వరాజ్ వంటి ఆయన ప్రముఖ రచనలు విస్తృతంగా అధ్యయనం చేయబడి, ఆయన నైతిక తత్వశాస్త్రం, సమాజ దృష్టికోణంపై లోతైన అవగాహనను అందించాయి. అనేక ఆలోచనావేత్తల ప్రభావం ఉన్నప్పటికీ, గాంధీ ప్రత్యేకమైన అహింసాత్మక పోరాట పద్ధతిని అభివృద్ధి చేసి, శాంతి మరియు అహింసకు శాశ్వత ప్రతీకగా నిలిచారు. ఉగ్రవాదం, సంఘర్షణలు, హింసతో బాధపడుతున్న నేటి ప్రపంచంలో గాంధీ అహింసా తత్వం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. మానవ హక్కుల ఉల్లంఘనలు, వాతావరణ మార్పులు, స్థిరమైన అభివృద్ధి, రాజకీయ అస్థిరత, యుద్ధం-శాంతి, ఉగ్రవాదం, అవినీతి వంటి సమకాలీన ప్రపంచ సమస్యలను ఎదుర్కోవడంలో ఆయన ఆలోచనలు నైతిక ప్రాయోగిక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. అహింసను ఆశ్రయించకుండా సత్యం కోసం దృఢంగా నిలబడే సత్యాగ్రహం గాంధీ తత్వానికి కేంద్రబిందువుగా ఉండి, నేటి సామాజిక--రాజకీయ పరిసరాల్లో కూడా అత్యంత ప్రాసంగికంగా ఉంది. స్వదేశీ లేదా స్వావలంబనపై గాంధీ కల ఇప్పటికీ ప్రతిధ్వనిస్తోంది. భిన్నత్వాలతో నిండిన భారత ప్రజాస్వామ్యంలో కీలకమైన అంతర్-సమాజ సౌహార్దం మరియు అధికార వికేంద్రీకరణపై గాంధీ ఎప్పటికప్పుడు గమనాన్ని సారించారు. స్థానిక స్వయంపాలన సంస్థలను బలోపేతం చేసిన 73, 74వ రాజ్యాంగ సవరణలు ఆయన ప్రజాస్వామ్యంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన నిలబడి, అణగారిన వర్గాల గౌరవార్థం "హరిజనులు" అనే పదాన్ని ఉపయోగించారు. ఆకలి, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు లేని, అందరికీ విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణం అందుబాటులో ఉన్న సమాజాన్ని గాంధీ కలగన్నారు. ఆయన సామ్యవాద దృక్పథం రాజకీయ భావజాలం కన్నా సామాజిక సంక్షేమం మరియు నైతిక బాధ్యతలపై ఆధారపడింది. భారతదేశంలో ప్రజా విధానాలపై గాంధీయ ఆలోచనలు ఇప్పటికీ ప్రభావం చూపుతు న్నాయి. పేదరిక నిర్మూలన, సార్వత్రిక విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రూపొందిన సర్వ శిక్షా అభియాన్, ఆయుష్మాన్ భారత్, స్కిల్ ఇండియా, స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి కార్యక్రమాలు విద్య, ఆరోగ్యం, స్వావలంబన మరియు పరిశుభ్రతపై గాంధీ ఉద్ఘాటనను ప్రతిబింబిస్తాయి. పరిశుభ్రతకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం నేటి జాతీయ ఉద్యమాలలో సాకారమవుతోంది. మానవ లోభంపై ఆయన చేసిన హెచ్చరిక-"మానవ అవసరాలకు భూమిపై సరిపడా ఉంది, కానీ లోభానికి మాత్రం సరిపోదు"-ఈ రోజుల్లో మరింత ప్రాసంగికంగా మారింది. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు వనరుల తగ్గుదల వంటి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రపంచానికి ఆయన సరళ జీవనం, స్థిరమైన జీవనశైలిపై చేసిన పిలుపు కీలకంగా నిలుస్తోంది. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు గాంధీ ఆలోచనల ప్రాధాన్యతను గుర్తిస్తూ, యునెస్కోలో భాగంగా 2012లో న్యూఢిల్లీలో మహాత్మా గాంధీ శాంతి స్థిరమైన అభివృద్ధి విద్యా సంస్థను స్థాపించారు. శాంతి, స్థిరమైన అభివృద్ధి మరియు గ్లోబల్ పౌరసత్వం కోసం విద్య ద్వారా శాంతియుత, స్థిరమైన సమాజాలను ప్రోత్సహించడమే ఈ సంస్థ లక్ష్యం. మహిళలను గృహ పరిమితుల నుంచి బయటకు తీసి స్వావలంబన వైపు నడిపించడంలో గాంధీ కీలక పాత్ర పోషించారు; ఈ వారసత్వం నేటి లింగ సమానత్వ ఉద్యమాలకు ప్రేరణనిస్తోంది. గాంధీజీ మరణించి దశాబ్దాలు గడిచినా, ఆయన విశ్వాసాలు భారతదేశానికే కాదు ప్రపంచానికీ వెలుగునిచ్చుతూనే ఉన్నాయి. ఆయన రాజకీయ నాయకత్వం భారత స్వాతంత్ర్యాన్ని సాధించగా, ఆయన నైతిక, తాత్విక వారసత్వం న్యాయమైన, శాంతియుతమైన స్థిరమైన భవిష్యత్తు నిర్మాణానికి శాశ్వత మార్గదర్శకంగా నిలుస్తోంది. సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సౌహార్దంగా జీవించే ప్రపంచాన్ని సాధిం చాలంటే గాంధీయ మూల్యాలను అనుసరించడం అత్యవసరమని అనేక మంది విశ్వసిస్తున్నారు.



# సేవకులు జయపాల్‌కు వైద్య నిమిత్తం నగదు సాయం

**- జీసస్ గ్రేస్ సహాయనిధి ద్వారా చేయూత**



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** జీసస్ సహాయనిధి పరిచర్య ద్వారా ప్రతినెల అవసరతలు ఉన్న పాస్టర్లకు జీసస్ గ్రేస్ సహాయనిధి పరిచర్య సహాయ సహకారాలు అందజేస్తున్నారు దేవుని కృపలో గుమ్మఘట్ట మండలం గోనబావి షాలేము ప్రేయర్ హాల్ నందు పిలిప్పి సువార్తమ్మ స్వగృహం వద్ద రాయదుర్గం పరిసర ప్రాంతాలు ప్రభువు సేవ చేస్తున్నటువంటి సేవకులు, దాతృత్వం కలిగిన వారు జీసస్ సహాయనిధి పరిచర్య ద్వారా ప్రతి ఒక్కరూ సొంతంగా కొంత సొమ్ము వారిలోని ప్రతి నెల సొమ్ము అనారోగ్యం, ఇబ్బందుల్లో ఆర్థిక సమస్యలతో ఉన్నటువంటి వారికి ఈ సహాయనిధి అందజేస్తున్నామని ఇంకను అవసరం ఉన్న వివిధ ప్రాంతాలలో అవసరతలు ఉన్నవారికి దేవుని దయలో మా వంతుగా మేము సహకారం అందించే దిశలో సాగుతామని జీసస్ సహాయనిధి పరిచర్యలో ఉన్నటువంటి గ్రూప్ సభ్యులు పేర్కొన్నారు ఆసుపత్రి ఖర్చులు గాను జీసస్ గ్రేస్ సహాయ నిధి ద్వారా గురువారం 3000 రూపాయలను అందజేశారు. ఇటువంటి పరిచర్య ద్వారా అనేకులకు మేలు జరుగుతుందని మేలు చేయుటయందు విసుకక యుశీదము గలతీ 6: 9 ప్రకారం పరిశుద్ధ లేఖన ము సెలవిస్తున్నది ఈ పరిచర్య ద్వారా మునుముందుకు అనేక కార్యక్రమాలు చేస్తామని సహాయనిధి పరిచర్య సభ్యులు తెలిపారు ప్రపంచ శాంతి కొరకు దేవుడు అందరిని ఆశీర్వదించులాగున ప్రత్యేక ప్రార్థనలు చేయడమైనది సహాయం పొందుకున్న పాస్టర్ జయపాల్ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ గ్రేస్ సహాయనిది బృందం యాకోబు జాన్ పాల్, జయపాల్ రాజు, ఇస్సాకు, సమూయేలు, జాన్సన్, డేవిడ్ పాల్, జోసఫ్, ముక్కన్న, సువార్తమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలకు రూ.45.35 లక్షల నిధులు మంజూరు

**- జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ భాను ప్రకాష్**



**వేంపల్లె - సూర్య వాస్తవం:** ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాల్లోని మౌలిక వసతులకు గాను రూ. 45.35 లక్షలు నిదురు మంజూరైనట్లు జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ భాను ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం ఆయన వేంపల్లిలోని శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో 63 లైబ్రరీలు ఉన్నాయని తెలిపారు. అలాగే 91 బుక్ సెంటర్లు ఉన్నాయ న్నారు. 2025 మార్చి వరకు 51, 988 మంది మెంబర్ షిప్ కలిగి ఉన్నారని చెప్పారు. 5,74000 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాజంపేట, రైల్వే కోడూరు, పోరుమామిళ్ల,, జమ్మల మడుగు గ్రంథాలయాల్లోని మౌనిక వసతులకు ఖర్చు పెట్టనున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి జిల్లాల్లో మెరుగైన వసతులు కోసం దాతల సహకారంతో అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో వైయస్సార్ జిల్లాలో నీ కేంద్ర గ్రంథాలయ నూతన భవనానికి ఒక కోటి 70 లక్షలు నిధులు ఖర్చు పెట్టిందని తర్వాత కొన్ని భవన నిర్మాణాలు అర్ధాంత రంగా నిలిచిపోయాయన్నారు. అసంపూర్తిగా ఉన్న కేంద్ర గ్రంథాలయ భవ నాన్నీ నిర్మించేందుకు రూ 3.50 కోట్లు అవసరమని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించి భవన నిర్మాణాలకు అవసరమైన నిధులు మంజూరు చేయిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథా లయ ఛైర్మన్ సింగారెడ్డి రామమునిరెడ్డి, భా.జా.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మునగల చంద్ర, పట్టణ టీడీపీ అధ్యక్షులు నామా వేమకుమార్ గ్రంథాలయ అధికారిని వనజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ హసన్ దాదా ఉత్సవాలు

**- నేడు గంధం, రేపు ఉరుసు**

**రాయచోటి-సూర్య వాస్తవం:**రాయచోటి పట్టణంలోని బండ్లపెంటలో వెలిసిన హజరత్ హసన్ దాదా (370 సంవత్సరాల చరిత్ర కలిగిన జచ్చా బచ్చా-అమ్మజాన్) ఉత్సవాలు శుక్రవారం గంధం, శనివారం ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన టీవీ సంగీత కళాకారులు ఇస్మాయిల్ సుల్తానీ, షహిస్తాహష్మీల మధ్య 30 మందితో గొప్ప (ఖవ్వాలీ) ఉర్దూ ఆధ్యాత్మిక విషయాలపై పాటకచేరి ఉంటుందన్నారు. బాబా దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులందరికీ గంధం రోజు భోజనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. హిందూ, మహమ్మదీయ సోదరులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని మహమ్మద్ షరీఫ్ తో పాటు కమిటీ సభ్యులు నేలపాటి అన్నయ్య కుమారుడు వెంకటేష్, హైదర్ అలీ, ఆబీద్, నిజాంలు సంయుక్త ప్రకటనలో కోరారు.





# రోడ్డు భద్రతా వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన






**కనేకల్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కనేకల్ పట్టణంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధన లపై ప్రజల్లో చైతన్యం కల్పించ డమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ నాగ మధు ఆధ్వర్యం వహించగా, కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు, వాహనాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా వివరించారు. ఎస్ ఐ నాగ మధు మాట్లాడుతూ, ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలను అధిక వేగంతో నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఎదురవుతున్నాయని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, ముగ్గురు కూర్చుని బైక్‌పై ప్రయాణించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడటం వంటి చర్యల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ తరహా నిర్లక్ష్య వైఖరి కేవలం వ్యక్తులకే కాకుండా సమాజానికే నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. రోడ్డు భద్రతనిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యతతో పాటు సామాజిక బాధ్యత కూడా అని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్‌లో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.



# రామాపురం క్షేత్రంలో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం



**కమలాపురం - సూర్య వాస్తవం :** భీష్మ ఏకాదశి సందర్భంగా గురు వారం కమలాపురం మండలంలోని రామాపురం పుణ్యక్షేత్రంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వార మోక్ష నారాయణి దర్శనం చేసుకున్నారు. శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొలువైన శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో గురువారం ఉత్తర ద్వారం నుంచి దేవదేవులు దర్శనం ఇచ్చారు. ఈ ప్రపంచంలోనే అత్యంత పురాతన విగ్రహ మూర్తులైన శ్రీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా మూర్తుల కు ప్రతిరోజు నిత్య కల్యాణాలు జరిగే ఈ ఆలయంలో ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి రోజున ఉత్తర ద్వారం తెరుస్తుంటారు అన్ని ఆలయా లలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉత్తర ద్వారం తెరుస్తారు కానీ ఈ ఆలయంలో సంవత్సరానికి 12 సార్లు ఉత్తర ద్వారం తెరవడం ఒక విశిష్ట ప్రత్యేకత .శ్రీ మహావిష్ణువు మోక్ష అవతారంలో ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా మోక్షమార్గం చూపుతూ వెలిసి ఉండడం ఈ ఆలయంలోని మూలవిరాట్ లోని ప్రత్యేకత .గత 15 సంవత్సరాలుగా ఆలయ పునః ప్రతిష్ట అనంతరం ప్రతినిత్యం హరిహర దేవత మూర్తులైన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామికి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కీ ఒకే వేదికపైన కళ్యాణ్ నిర్వహిస్తుంటారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయంలో అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక అలంకరణ భక్తులుకు అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం మాడవీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. గోవింద ఆలయం మారుమోగింది. వేంపల్లి ఆర్యవైశ్య మహిళలు విష్ణు పారాయణం నిర్వ హించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్తర ద్వార దర్శనం ద్వారా సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

# విచ్చలవిడిగా మట్టి తరలింపు

- నిద్ర వ్యవస్థలోఅధికారులు...
- ప్రజాధనాన్ని తరలిస్తూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా...
- అధికారుల నిర్లక్ష్యమా? ఇది ప్రజలకు శాపమా...?
- సింధనూరు నాగరాజు





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** నియోజకవర్గంలో విచ్చలవిడిగా మట్టి కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్న అధికారులు మాత్రం నిద్ర వ్యవస్థలో ఉండడం సిగ్గుచేటని, ప్రజాధనాన్ని కోల్లగొట్టి కోట్ల రూపాయలు మట్టి మాఫియా జరిగిన, అధికారులు చూసిచూన్నట్లు వ్యవహరించడం సిగ్గు సేటు అని చిందూరు నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింధ నూరు నాగరాజు మాట్లాడుతూ.... డి.హిరేహాళ్ మండలం హులికల్లు చెరువు నుండి భారీ స్థాయిలో అక్రమంగా భారీ యంత్రాలను, భారీ టిప్పర్లను ఉపయోగించి అక్రమ మట్టి తరలింపు జరుగుతోంది. నిత్యం నిజాయితీ గురించి వేదాలు వల్లించే రాయదుర్గం అధికారాన్ని అనుభవిస్తున్న నాయకులకు. మరి ఈ అక్రమ దందాలు ఎందుకు చేస్తున్నట్టు, ఆచారాలు ఎందుకు చెబుతున్నట్టు రాయ దుర్గం ప్రజలకు అర్థం కాదని మాట్లాడు కుంటున్నారు.

ఒకవైపు నిత్యం వేదవాక్యాలు వల్లిస్తూనే ఉంటాడు మరొక వైపు నిత్యం అక్రమాలు జరిపిస్తూనే ఉన్నాడు. మొన్నటికి మొన్న మల్లికేతి చెరువులో భారీగా మట్టి తరలించారు, ఆ విషయం మీడియా అంతా కోడై కూసింది కానీ అక్రమంగా అక్కడనుండి ప్రజలను ఏ మార్చి ఏ మార్చి అప్పుడప్పుడు మట్టి తరలిస్తూనే ఉన్నారు. ఓబులాపురం చెక్ పోస్ట్ దగ్గర కొండలకు గుట్టలకు జెసిబిలు పెట్టి కోట్లాది రూపాయల అక్రమ మట్టి కర్ణాటక కు తరలించేశారు, ఇంకా తరలిస్తూనే ఉన్నారు. దొడగట్ట చెరువులో నుండి భారీగా కోట్లాది రూపాయల మట్టి తరలింపు జరిగిపోయింది. మల్లాపురం చెరువు నుండి అక్రమంగా మట్టి తరలిస్తూనే ఉన్నారు కానీ పట్టించుకునే నాథుడే లేడు. వేపరాళ్ళ చెరువు నుంచి పెద్ద మొత్తంలో మట్టి తరలిస్తూ ఉంటే రైతులు అడ్డుకున్నందుకు రైతులనే బెదిరించి మట్టి తరలింపు జరిగింది. ఇలా ప్రతినిత్యం ఏదో ఒక చోట నుంచి అక్రమంగా కోట్లాది రూపాయల విలువైన మట్టి తరలిస్తూనే ఉన్నారు నిజాయితీల గురించి మాట్లాడుతూనే ఉన్నారు, చెప్పేది ఒకటి చేసేది ఒకటి, ఇంతకీ ఈ దోపిడీ ఆగుతుందా ఆగదా? ఉన్నతాధికారులు పట్టించుకుంటారా లేదా అని రాయదుర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.





గత రెండు రోజుల నుంచి హులికల్లు చెరువు నుండి హిటాచీలతో లోడ్ చేస్తూ టిప్పర్లతో మట్టి తరలిస్తూనే ఉన్నారు. ఇంతకీ ఈ అక్రమ దందా ఎవరు చేయిస్తున్నారు? ఆ సొమ్ము ఎవరికి చేరుతూ ఉంది ? అధికారులు ఏం చేస్తున్నారు లేదా అధికారులే ఇందులో భాగస్వామ్యమై తరలిస్తూ ఉన్నారా? లేదా రాజకీయ నాయకులు అధికారులు కలిసికట్టుగా ఈ అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారా ప్రజలకు అర్థం కాని పరిస్థితి కనపడుతుంది. వెంటనే అక్రమ మట్టి తరలింపు ఆపాలని కల్యం, హులికల్లు గ్రామ ప్రజలు కోరుతూ ఉన్నారు. చిన్న నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు అందరూ ఏమైపోయారు? అసలు ఉన్నారా లేదా? ఉంటే సక్రమంగా విధులు నిర్వహిస్తుంటే ఇలా అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి, దాన్నిబట్టి వాళ్ళ కుమ్మకుతోనే వాళ్ళ భాగస్వామ్యంతోనే ఇవన్నీ జరుగుతున్నాయని ప్రజలు ఆలోచన చేయవలసి వస్తుంది. వెంటనే ఈ అక్రమం ఆపాలని ప్రజలు డిమాండ్ చేస్తూ ఉన్నారు. లేకపోతే ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవడం జరుగుతుంది.

# రచ్చబండలో ప్రజలతో ఎమ్మెల్యే కోట్ల ముఖాముఖి

**డోన్- సూర్య వాస్తవం :** డోన్ మండలంలోని యాపదిన్నె గ్రామంలో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలతో ముఖాముఖీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ స్తులతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన సూచనలను శ్రద్ధగా విన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.





ప్రతి గ్రామం మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. యాపదిన్నె గ్రామంలో రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, నూతన పెన్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువతతో ప్రత్యేక సమా వేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ప్రస్తావించిన సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నిత్యం సంపర్కంలో ఉండి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## యుగాలు మారినా రాముడంటే ప్రతి వ్యక్తికీ మార్గదర్శకం




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ఇతిహాస పురాణాలు రామాయణం భారతం ఎప్పటికీ మానవ జన్మ ఉన్నంతవరకు ఈ పురా ణాలు ఉంటాయని అందులో యుగాలు మారిన రాముడంటే ప్రతి వ్యక్తికి మార్గదర్శకంగా ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్ వరాల రమేష్ పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ బజరంగ దళ్ ఆధ్వర్యంలో రామాయణం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రామాయణం పట్టణం సుందరకాండ వాల్మీకి మహర్షి రామాయణం రాసిన విధానం గురించి విద్యార్థులు చక్కగా వ్యాసరచన పోటీలలో రాయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. పురాణాలు మర్చిపోకుండా అప్పుడప్పుడు విద్యార్థులు రామాయణ మహాభారతాలపై దృష్టి సారించాలని, ద్వాపర యుగం త్రేతాయుగం కలియుగాలలో ఏమి జరిగింది అనేది విద్యార్థులు నెమరు వెయ్యాలని ఆయన సూచించారు. అనంతరం రామాయణ ఇతిహాసాన్ని వ్యాసంగా రాసిన టి సౌజన్య మొదటి బహుమతి పొందగా పూజిత రెండవ బహుమతి నాజియా మూడో బహుమతి వసంత నాలుగో బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు యనమల విశ్వనాథ్ అన్నమయ్య జిల్లా ప్రచారకర్త లోకేష్, పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## టౌన్ విద్యుత్ శాఖ ఏఈఎన్ శివశంకర్‌కు ఘన సన్మానం

**నాయుడుపేట - సూర్య వాస్తవం :** నాయుడుపేట టౌన్ పరిధిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్పిడిసిఎల్ తిరుపతి జిల్లా ఎస్ ఈ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నాయుడుపేట పట్టణ ఏఈ ఎన్ శివశంకర్‌ను నాయుడుపేట విద్యుత్ శాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువారం విద్యుత్ శాఖ జరిగిన సన్మాన కార్యక్రమంలో ఈ ఈ వై శ్రీనివాసులు, డిప్యూటీ ఈ ఈ కె.వి వరప్రసాద్ రెడ్డిలు ఏఈ శివశంకర్కు శాలవాలు కప్పి, పూలమాలలు, వేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియ జేశారు. అలాగే నాయుడుపేట పట్టణ పరిధిలో ఉత్తమ అవార్డులు అందుకున్న లైన్ మాన్ సంజాని భాష, అసిస్టెంట్ లైన్ మెన్ మధు , జూనియర్ లైన్ మెన్ కంట్లం రామ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట కృష్ణయ్య లకు శాలువాలు కప్పి,పూల మాలలు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, లైన్మెన్‌లు ప్రభాకర్, కృష్ణ, చంద్ర రాజు, సుధీర్, గోపి, ముని గోపి, కుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**- ఎస్ఐ నాగ మధు**




**కనేకల్ - సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కనేకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కనేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య సూచనలు పొందారు. అనంతరం ఆటో వాహనాలపై రోడ్డు భద్రతకు సంబంధించిన సేఫ్టీ స్టిక్కర్లను పోలీసులు అతికించారు. డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ, డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వాహనదారులు అతివేగాన్ని తగ్గించి, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యల వల్ల ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిందేనని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాకుండా, ప్రజల ప్రాణ రక్షణ కోసమేనని ఎస్ఐ నాగ మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించిన యూసుఫ్



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** ఈనెల 28వ తేదీన గ్రూప్-2 ఫలితాలు వేలువడిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లి రెడ్డివారిపల్లెకు చెందిన నాగూర్ యూసుఫ్ ఒకే నెలలో రెండు ఉద్యోగాలు సాధించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ గా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. యూసుఫ్ చిన్నతనంలోనే తండ్రి మృతి చెందాడని తల్లి మేనమామల సహకారంతో 10 వ తరగతి వరకు మదనపల్లి జిల్లా ములకలచెరువులో చదువుకొని నిజామాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ డిప్లమో చదివి బిఎస్సి పూర్తి చేసి సచివాలయంలో అసిస్టెంట్ అగ్రికల్చర్ ఉద్యోగం సాధించారని అనంతరం ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రూప్-2 కు పరీక్షకు సన్నద్ధం అయ్యి రెండు ఉద్యోగాలు సాధించినట్లు ఆయన తెలిపారు. 2023 నవంబర్ నెలలో గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయడంతో 2024 గ్రూప్ 2 పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించి ఎక్సైజ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపిక అయ్యానని ఆయన తెలిపారు.

## ఎఫ్‌పిఓ ప్రధాన కార్యదర్శికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు



**శాంతిపురం- సూర్య వాస్తవం:** శాంతిపురం రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ( ఎఫ్ పి ఓ) ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కు స్థానిక టిడిపి నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటన ఏర్పాట్లపై సమావేశమైన కార్యకర్తలు, నేతలు, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం టిడిపి మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు గుంజార్లపల్లి సర్పంచ్ జనార్ధన్ రెడ్డి వివిధ నామినేటెడ్ డైరెక్టర్లు పార్టీ అనుబంధ సంఘ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## డీఐజీ కోయ ప్రవీణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సుగవాసి ప్రసాద్ బాబు

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి పర్యటనలో భాగంగా డిఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు గురువారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సామూహిక ఎలుకల నివారణతో రైతులకు ఊరట

- డా. ఎం. నాగార్జునసాగర్
- నాయుడుపేట డివిజన్ వ్యాప్తంగా విజయవంతంగా ఎలుకలు నివారణ
- 68 రైతు సేవా కేంద్రాల్లో వంద శాతం రాయితీపై ఎలుకల మందు పంపిణీ



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా నాయుడుపేట డివిజన్ పరిధిలోని నాయుడుపేట, కోట, పెళ్లకూరు, చిట్టమూరు, వాకాడు మండలాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పంటలను తీవ్రంగా నష్టపరుస్తున్న ఎలుకల బెడదను నియంత్రించి రైతులకు ఊరట కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. డివిజన్ పరిధిలోని 68 రైతు సేవా కేంద్రాల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని అమలు చేయగా, వందలాది గ్రామాల్లో రైతులు ఉత్సాహంగా పాల్గొని ఎలుకల నివారణ చర్యలను చేపట్టారు.

**రైతులకు అవగాహన - సమిష్టిగా చేపట్టినప్పుడే ఫలితం**

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి పాల్గొని రైతులకు ఎలుకల నివారణపై కీలక సూచనలు అందించారు. అలాగే నాయుడుపేట సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డా. ఎం. నాగార్జునసాగర్ రైతులతో మాట్లాడుతూ, ఎలుకల నివారణను వ్యక్తిగతంగా కాకుండా గ్రామ స్థాయిలో సామూహికంగా చేపట్టినప్పుడే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. ఒకే సమయంలో అన్ని పొలాల్లో నివారణ చర్యలు చేపడితే ఎలుకలు వలస వెళ్లే అవకాశం లేకుండా పూర్తిస్థాయిలో నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

**పంట కీలక దశలో నివారణ అవసరం**

ముఖ్యంగా వరి పంట పొట్ట దశకు చేరుకునే ముందే ఎలుకల నివారణ చేపట్టడం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ దశలో ఎలుకలు ఎరను ఎక్కువగా స్వీకరించడంతో నివారణ మరింత ప్రభావ వంతంగా ఉంటుందని వివరించారు. ఆలస్యం జరిగితే పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ఉచితంగా బ్రోమోడయోలోన్ మందు పంపిణీ**

ఎలుకల నివారణ కోసం బ్రోమోడయోలోన్ 0.25 శాతం పొడి మందును ఎర పదార్థాలతో కలిపి, పది గ్రాముల చొప్పున పేపరులో పొట్లాలుగా కట్టి ఎలుకల కన్నాల్లో వేయాలని రైతులకు సూచించారు. ఈ మందును వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వంద శాతం రాయితీపై ఉచితంగా అందించినట్లు అధికారులు తెలిపారు.

**నెలబల్లి--భీమవరం గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన**

నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా పెళ్లకూరు మండలంలోని నెలబల్లి, భీమవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి, నాయుడుపేట సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డా. ఎం. నాగార్జునసాగర్, అగ్రికల్చర్ ఆఫీసర్ గణేష్, మండల వ్యవసాయాధికారి సిహెచ్. విజయభారతి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సుమతి రైతులతో కలిసి పొలాల్లో పరిశీలన నిర్వహించి, ఎలుకల నివారణ చర్యలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

**అధికారులు-రైతుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయాధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై ఎలుకల నివారణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంటలకు కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.




# టిప్పర్ బోల్తా

## - స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలంలో జాతీయ రహదారి-440 పనులు వేగ వంతంగా కొనసాగుతున్న క్రమంలో రోడ్డు పనులకు అవసరమైన కంకరను తీసుకెళ్తున్న టిప్పర్ వాహనం గురువారం ఉదయం దొర్రి చెరువు సమీపంలో బోల్తా పడింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో టిప్పర్ అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో టిప్పర్‌లో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడగా, పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

# ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్‌గా వెంకటాచలం



**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** కదిరి ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్‌గా వెంకటాచలం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గోరంట్ల ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తుండేవారు. ఇక్కడున్న మేనేజర్ ముదిగుబ్బకు బదిలీపై వెళ్లడంతో వెంకటాచలం మేనేజర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈయన గతంలో కదిరి ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించారు. వెంకటాచలం కదిరి ప్రాంత ప్రజలకు సుపరిచితులే. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు మెరుగైన సేవలు సకాలంలో అందించి సహకార బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తామని మేనేజర్ తెలిపారు.

# సేంద్రియ ఎరువు తయారు చేయు పద్ధతులపై అవగహహన

## - అదనపు కమీషనర్ హిమబిందు



**నెల్లూరు - సూర్య వాస్తవం :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరం నందు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెప్మా ఆర్.పి లకు ఒకరోజు ఘన వ్యర్థాల నిర్వహణ, సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సచివాలయాల అదనపు కమీషనర్ హిమబిందు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, శిక్షణ పొందిన వారు తమ పరిధి లోని మహిళా సంఘ సభ్యులకు తడి, పొడి, హానికర చెత్తలను విభజించడం, ఇంటిలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త తో సేంద్రియ ఎరువు తయారు చేయు పద్ధతు లపై అవగహహన కల్పించాలని తెలిపారు. అలాగే మన నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ లో మంచి ర్యాంకు సాదించాలంటే అందరం సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. మెప్మా ఐ.బి.వి. అంకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. అలాగే ఈ శిక్షణ లో నేర్చుకున్న అంశాలు క్షేత్ర స్థాయిలో అమలు చేయాలనీ, అమలు చేసే ముందు మనం పాటిస్తూ ఎదుటివారికి చెప్పాలని నగరంలో టెర్రస్ గార్డెన్ ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా హరీష్ రావు, జయమాధురిమ ఇందులో పాల్గొని శిక్షణ ఇచ్చారు. ప్రజలలో మార్పు రావాలంటే ముందుగా మన ప్రవర్తనలో మార్పు రావాలని నగర అడిషనల్ కమీషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓలు, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకో... బ్రో

- హెల్మెట్ పెట్టుకున్న వారికి చాక్లెట్లు... లేనివారికి గులాబీ పూలు
- డిస్కవర్ అనంతపురం అనిల్, ఆర్యన్ పాఠశాల విద్యార్థుల వినూత్న కార్యక్రమం






**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** ప్రతీ ఒక్కరూ రహదారి నిబంధనలను పాటించాలని డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వినూత్నంగా ప్రచారం నిర్వ హించారు. అనంతపురం పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ కూడలి వద్ద ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించిన వారికి చాక్లెట్లు పంచిపెట్టారు. హెల్మెట్ పెట్టుకోకుండా ప్రయా ణిస్తున్న వారికి గులాబీ పూలు అందించి శిరస్త్రాణం ధరిం చాలని సూచించారు.

హెల్మెట్, సీటు బెల్టు ధరిస్తే ప్రమా దాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని అవగా హన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని వివరించారు.



# శ్రీ బోలికొండ రంగస్వామి రథోత్సవానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం తోండపాడు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బోలికొం డ రంగస్వామి రథోత్సవం సందర్భంగా ఘనంగా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర స్థాయి వృషభముల బల ప్రదర్శన పోటీలకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం త నవంతుగా 1,01,016 అందజేశారు. రూపాయల ఆర్థిక సహాయంఈ సం దర్భంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆలూరు లోని ఎమ్మె ల్యే స్వగృహంలో స్వామి రథోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం ఈ సందర్భంగా మాట్లాడుతూ, రథోత్సవానికి విచ్చేసే భక్తులకు మె రుగైన వసతులు కల్పించడం ము ఖ్య బాధ్యతగా భావించాల్సిందని, దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు జ రగాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వారు ఆలయ కమి టీ చైర్మన్ బుల్లెద్దుల రంగస్వామి రె డ్డి యాదవ్, రామచంద్రారెడ్డి యాద వ్, చిన్న రెడ్డి యాదవ్, డేగ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. రథోత్సవ వేళ భక్తులు, స్థానికులు

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి విడుదలపై పూజలు చేసిన వైసీపీ నేతలు



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి బెయిల్ పై విడుదల కావడంతో నాయుడుపేట పట్టణంలో వైసీపీ నేతలు విజయ గణపతి ఆలయంలో 116 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనయ్య సేన రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు డాక్టర్ వి పి కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెవిరెడ్డికి బెయిల్ మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. చెవిరెడ్డికి బెయిల్ మంజూరు కావడం హర్షదాయకం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలు కేసుల విచారణలో కాలయాపన చేయడం వలన కోర్టు తీర్పులు ఆలస్యం అవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన ప్రతాప్ గౌడ్, వి.సునీల్ కుమార్ రెడ్డి, రఘు రామిరెడ్డి, పేట చంంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, జలీల్ భాషా, పసల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులకు అండగా ఐఎంఎం మహబూబ్ బాషా



**అనంతపురం - సూర్య వాస్తవం:** సమాజ సేవలో అనంతపురం జిల్లా కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా అవార్డు పొందిన ఐఎంఎం మహబూబ్ బాషా గురువారం నాడు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అనాధ వృద్ధుడిని సరైన సమయంలో ఆసుపత్రిలో చేర్చి ప్రాణదానం చేసినందుకు అనంతపురం నగరానికి చెందిన సతీష్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనాథ వృద్ధులకు కన్న కొడుకుగా - అంత్యదశలో సేవలు చేస్తున్న ఐఎంఏ మహబూబ్ బాషా సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు

## రహదారి భద్రతపై అవగాహన







**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :** 37వ జాతీయ రహదారి భద్రత మాసం సందర్భంగా రాయచోటి డిపోలో రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుళాయప్ప మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ , డిపో మేనేజర్ మహేశ్వర రెడ్డి మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ లిమిట్స్ పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని సూచించారు. ప్రమాదాలు జరగడం వల్ల బాధితులు, ప్రమాదం చేసినటువంటి డ్రైవర్ ఇద్దరు కుటుంబాలు కూడా ఆర్థికంగా చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంది. కావున ప్రతిరోజు డ్యూటీ యందు బస్సుని పూర్తి ఏకాగ్రతతో నడిపి ఎదుటి వాహనములను, పాదాచారులను, రోడ్డు సంకేతాలను గమనిస్తూ అవసరమైన సమయంలో వేగ నియంత్రణ చేస్తూ ప్రయాణికులకు సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని అందించాలని కోరారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు డ్యూటీ చేయనప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే తమ కుటుంబ సభ్యులను తలుచుకొని ఈరోజు ప్రయాణం క్షేమంగా జరగాలని కోరుకొని డ్యూటీ చేయవలసినదిగా కోరారు. తదుపరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కులాయప్ప రాయచోటి పట్టణంలో జరిగిన ప్రమాదాల తీరుతన్నులను వీడియో ఫుటేజీ ద్వారా డ్రైవర్ సోదరులకు వివరించారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్క డ్రైవర్ తమ వంతు కృషి చేయాలని తెలియజేయడం జరిగినది. కాలానుగుణంగా బస్సులలో వచ్చిన మార్పులను అప్డేట్ అవుతూ నూతన వరవడితో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని కోరడం జరిగినది.తదుపరి డిపోలో సుదీర్ఘకాలంగా ప్రమాద రహిత డ్రైవర్లుగా పేరు తెచ్చుకున్నటువంటి పీ.ఎం.డి అలీ ఖాన్, వి.జి మూర్తి, బీవీ సిద్దయ్య డ్రైవర్లకి సన్మానం చేశారు. కావున మిగిలిన డ్రైవర్లందరూ ప్రమాద రహిత డ్రైవర్లుగా పేరు తెచ్చుకొని డిపోని ప్రమాద రహిత డిపోగా, అన్నమయ్య జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా ఉంచుటకు కృషి చేయాలని కోరారు.

## కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన

### వైసీపీ దొంగలను కఠినంగా శిక్షించాలి

- 60 లక్షల కిలోల కల్తీ జరిగినట్లు సిట్ నివేదిక....
- 12.55 కోట్లు వైసీపీ పెద్దలకు అందాయని సిట్ నివేదిక...
- తిరుమల లడ్డు కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలి
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ డిమాండ్

**రాయదుర్గం - సూర్య వాస్తవం :** ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రాముఖ్యత కలిగిన తిరుమల లడ్డును కల్తీ చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి పవిత్రతను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులు స్వామి పాదాల చెంత అనేక పాపాలకు ఒడిగట్టారని విమర్శించారు. వెంకటేశ్వర స్వామిపై విశ్వాసం, భక్తిలేని భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి లాంటి వారిని చైర్మన్లుగా నియమించి సామాన్యుల భక్తి భావాలను జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా గాయపరిచారన్నారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో తయారు చేయించి వారి భక్తి విశ్వాసాలతో ఆడుకున్నారని ఆరోపించారు. 1.61 లక్షల కిలోల నెయ్యి సరఫరా జరగ్గా అందులో 60లక్షల కిలోలు కల్తీ జరిగినట్లు సిట్ స్పష్టం చేసిందన్నారు. అందులో దాదాపు 20కోట్ల లడ్డూలు తయారైనట్లు ఓ అంచన అన్నారు. కల్తీ నెయ్యితో నాసిరకం, తక్కువ తూకం ఉన్న లడ్డులను తయారు చేయించినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలిందన్నారు.

కేంద్ర దర్యాప్తు సంస్థ పరిశీలనలో ఈ విషయాలు స్పష్టంగా బయటపడ్డ జగన్ పార్టీ నేతలు ఇంకా బుకాయి స్తుండడం సిగ్గు చేటన్నారు. కల్తీ వ్యవహారాన్ని నిఘా సంస్థ నిగ్గు తేల్చినా, ఏ తప్పు జరగలేదన్నట్లు వారు సమర్థించుకోవడం అత్యంత దుర్మార్గం, దురదృష్టకరమన్నారు. నెయ్యి సరఫరాకు రూపొందించిన నియమ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా కమిషన్ల కోసం సవరించి అనర్హుల ద్వారా సరఫరా చేయించారన్నారు. దాంతో హవాలా రూపంలో రూ.12.55కోట్లు వైసిపి పెద్దలకు అందాయని సిట్ నివేదిక పేర్కొందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొట్లాది మంది ఆరాధ్య దైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిన వైసిపి దోషులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ డిమాండ్ చేశారు.



## ట్రాఫిక్ నియంత్రణకు

# సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి

- పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలి
- ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లి లో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి పోలీస్ మరియు ఇతర అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన, బస్ స్టాండ్ల మార్పు, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలు,ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ పరిస్థితులు, ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గాలు (మళ్లింపులు), బస్ రూట్లు, పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్‌మెంట్లు, వన్-వే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రం మదనపల్లెకు మారడంతో వాహనాల మరియు పాదచారుల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, ప్రభుత్వ సంస్థలు మరియు వాణిజ్య కేంద్రాలు కేంద్రీకృతమై ఉండటం వల్ల రోడ్డు స్థలానికి డిమాండ్ పెరిగిందని, చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా, మదనపల్లి పట్టణం రవాణా వాహనాలు మరియు రోజువారీ ప్రయాణికుల వాహనాలు అధికంగా వస్తుంటాయని, దీనికనుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు రోడ్డు భద్రతా సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని తెలిపారు. పట్టణంలో ఫుట్‌పాత్‌లపై వీధి వ్యాపారాలు, నియంత్రణ లేని పార్కింగ్ మరియు ఆక్రమణలు తొలగించే విధంగా చూడాలని ఆదేశించారు.



మదనపల్లి పట్టణంలో పాఠశాలలు, కాలేజీలు దూర ప్రాంత ఉద్యోగస్తులు, వివిధ రకాల పనులపై ప్రజల ప్రయాణం కారణంగా ట్రాఫిక్ అధికంగా ఉంటుందని, ఉదయం 8:30 నుండి 10:30 వరకు చాలా ఎక్కువ గాను, ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 అధికం గాను, సాయంత్రం 4:30 నుండి రాత్రి 7:30 చాలా ఎక్కువగాను, రాత్రి 7:30 నుండి రాత్రి 10:00 వరకు మధ్యస్థంగాను, 10:00 గంటల నుండి తక్కువగాను, భారీ ట్రక్కుల కదలికలు జరుగుతుంటాయని అధికారులు తెలిపారు.

బెంగళూరు రోడ్డు నెహ్రూ స్కూల్ నుండి సొసైటీ కాలనీ ద్వారా ఎన్‌టీఆర్ సర్కిల్ వరకు వాహనాలను మళ్లించేందుకు ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను, విద్యుత్ స్తంభాలు, తీగలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు చేపట్టే విధంగా చూడాలని మున్సిపాలిటీ, రెవిన్యూ, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీస్ శాఖలకు సమన్వయం చేసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. చిత్తూరు బస్టాండ్ ను పుంగనూరురోడ్ లోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించి వాటి సాధ్యసాధ్యాలను పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ నుండి కడప, అనంతపురం వైపుకు వెళ్లే వాహనాలను రద్దీ వేళల్లో పట్టణంలోకి అనుమతించకుండా చౌడేశ్వరి కళ్యాణ మండపం నుండి రామారావు కాలనీ గొల్లపల్లి క్రాస్ మీదుగా వెళ్లే విధంగా చూడాలని, మల్లికార్జున సర్కిల్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు మీ= థియేటర్ రోడ్డు ద్వారా, చిత్తూరు బస్ స్టాండ్ నుండి చంబకూర్ రోడ్డు వయా హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ వరకు, శ్రీ మంజునాథ టెంపుల్ నుండి వయా కలెక్టరేట్ మీదుగా చిత్తూరు బస్టాండ్ కు వన్-వే గాను, నో పార్కింగ్ జోన్‌లుగా జువీ రోడ్, బెంగళూరు బస్ స్టాండ్, సొసైటీ కాలనీ మూడు ప్రదేశాలన గుర్తించడం జరిగిందని వాటిని అమలు చేసే విధంగా సాధ్య సాధ్యాలను పరిశీలించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్టీసీ డిఎం, ట్రాఫిక్ సిఐ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూను

**- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**

# అపవిత్రం చేసిన ఘనత వైసీపీదే



**నాయుడుపేట - సూర్య వాస్తవం :** దేవదేవుని ప్రసాదమైన తిరుమల లడ్డును కల్తీ చేసి అపవిత్రం మూటగట్టుకున్న ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు తిరుమల లడ్డును కల్తీ చేసి అపకీర్తి తెచ్చిపెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డు తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి విషయమై ఉన్నత రసాయనాలతో తయారు చేసినట్లు న్యాయస్థానం నిర్ధారించినట్లు తెలిపారు. 2019 నుంచి 24వరకు వైసీపీ ప్రభుత్వంలో ఉంటూ హిందూత్వాన్ని దెబ్బతిసేలా వ్యవహరించారన్నారు. తిరుమల లడ్డు కల్తీ విషయంలో వైసీపీ నేతలకు గ్లోబల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాలని విమర్శించారు.ఎంతో పవిత్రత కలిగిన తిరుమల లడ్డు విషయమై వైసీపీకి చెందిన జగన్‌మోహన్‌రెడ్డి తోపాటు నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.వెంకటేశ్వరస్వామికి సంబంధించి రూ 235 కోట్ల కుంభకోణం చేసిన ఘనత వైసీపీకి దక్కిందన్నారు. అప్పట్లో స్వామివారికి అధికార హోదాలో సీఎం సమర్పించాల్సిన పట్టువస్త్రాలు కూడా నకిలీవి అందించి,దోచుకున్నారని విమర్శించారు.పరాకమణి నగదు గల్లంతు విషయమై ప్రధాన సాక్షిగా ఉన్న అధికారిని వైసీపీ నేతలే హత్య చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు.కూటమి ప్రభుత్వంలో నాయకులు తప్పు చేసేందుకు భయపడుబతున్నారని తెలిపారు.మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో అనేక కుంభకోణాలు జరిగాయన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ కల్తీ నెయ్యి విషయం చిన్నదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడంతోనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నట్టేట ముంచారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలను ఊచకోత కోయించార న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు, కురుగొండ పిఎసిఎస్ చైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య,పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టిడిపి నాయకులు వేలూరు మురళీకృష్ణారెడ్డి, గున్నం మధుసూదన్ రెడ్డి.పసల గంగ ప్రసాద్, అవధానం సుధీర్,పరసా రాజా,గోను బాబు,వినుకొండ ధనంజయ, కాపులూరు చక్రపాణి, పలుకూరు ముత్యాలయ్య, నిత్యా కృష్ణారెడ్డి బల్లి ముత్యాలయ్య, అరిగొండ జయరామ్,తెలుగు మహిళా నాయకులు చెందేటి సుజాత,తుపాకుల కన్నెమ్మ, సంపూర్ణమ్మ,రేవతి,హైమావతి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**- వంద మందికి ఆటో కాకి యూనిఫారం అందజేత**
**- రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం : సీఐ జయా నాయక్**





రాయదుర్గం– సూర్య వాస్తవం : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు సమక్షంలో రాయదుర్గం సీఐ జయా నాయక్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. రాయదుర్గం పట్టణంలోని హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫార్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ జయ నాయక్ మాట్లాడుతూ... ఆటో వాహనాలపై రోడ్డు సేఫ్టీ స్టిక్కర్లను అతికించారు. డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సీఐ తెలిపారు. వాహనదారులు అతివేగం తగ్గించి, తమపై ఆధారపడిన కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని కఠినంగా హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ వినియోగించాల న్నారు. ట్రాఫిక్ నిబంధనలు జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసం అనే విషయాన్ని స్పష్టం చేశారు. అజాగ్రత్తను వీడి ఎదుటి ప్రాణాలను రక్షణ కల్పించడానికి ప్రతి వాహనదారుడు పోలీస్ నిబంధనలను పాటించి ప్రయాణించాలని ఆటో డ్రైవర్లకు జయ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**- మోటార్ వాహనాల తనిఖీ చేపట్టిన ఆర్టీవో విశ్వనాథ రెడ్డి**






**రాయదుర్గం – సూర్య వాస్తవం :** జాతీయ రహదారి భద్రత మహోత్సవాల సందర్భంగా రాయదుర్గం ఆర్టీవో విశ్వనాథ రెడ్డి వాహనాలను తనిఖీ చేపట్టారు. రాయదుర్గం నియోజకవర్గం, బొమ్మనహాల్‌లో జెఎస్ డబ్ల్యూ ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు, సిబ్బంది, డ్రైవర్లు, అధికారులతో రహదారి భద్రతా అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. అందులో హెచ్ఎస్ఈహెడ్ శివప్రసాద్, హెచ్అర్ హెడ్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.... రహదారి పై తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలు, ప్రమాదాలు జరుగుతున్న తీరుతెన్నులు, మద్యం సేవించి వాహనాలు నడపటం, హెల్మెట్ పెట్టుకోకుండా వాహనము నడపడము అదే విధంగా సీట్ బెల్టు, అధిక వేగం వలన జరిగే నష్టాలను కూలంకషంగా తెలియజేసారు . అంతే కాకుండ హెల్మెట్ లేకుండా వాహనములు నడిపేవారిని, సీట్ బెల్టు ధరించని వారిని, డ్రైవింగ్ లైసెన్సు లేని వారిని మరియు ఇన్సురన్స్యూ లేని వాహనాల్ని ఫ్యాక్టరీ లోపలికి అనుమంతించవద్దని యాజమాన్యాన్ని కోరారు. హెల్మెట్ ధరించడం వలన ఎలా ప్రమాదాన్ని నివారించావచ్చో అదే విధంగా సీట్ బెల్టు ధరించడం వలన కారులోని ఎయిర్ బాగ్స్ ఎలా పనిచేసి ప్రమాదాన్ని నీవారిస్తాయో ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని వాహనదారులకు విశ్వనాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వెంకటనాగిరెడ్డి మృతికి సంతాపం తెలిపిన ఏపీ సీడ్స్ చైర్మన్

డోన్ –సూర్య వాస్తవం : ప్యాపిలి మండలం, చంద్రపల్లె గ్రామంలో గురువారం టివి9 జొన్నగిరి, నాగిరెడ్డి తండ్రి జొన్నగిరి. వెంకటనాగిరెడ్డి మరణించడంతో వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇస్తాం

- ఐదు మెగావాట్ల సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- 60 కోట్ల నిధులతో పార్టీ ఎస్ఎస్ పనులు పునః ప్రారంభించి 40 శాతం పూర్తి చేసాం
- పల్లెపల్లి రైతులతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** అంతరాలు, అవాంతరాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని పల్లేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో గురువారం 5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో రాబోయే మూడేళ్ల వరకు ఈ ప్రాంతంలో అవసరమైన అదనపు విద్యుత్తు సర్వీసులు ఇచ్చుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పల్లెపల్లి, మల్లాపురం ఫీడర్లను వేరు చేసినందున వ్యవసాయానికి, ఇంటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా 3 ఫేజ్ విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి ఉదయం పూట కరెంటు ఉండడంవల్ల రాత్రి వేళల్లో రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఆగిపోయిన సుమారు రూ. 60కోట్ల విలువైన ఆర్డిఎస్ఎస్ పనులను పునః ప్రారంభించీ 40శాతం పూర్తి చేసామన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు, విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతులు అందజేయడం జరిగిందన్నారు. తన అభ్యర్థన మేరకు గత ఏడాది రాయదుర్గం నియోజకవర్గానికి రెగ్యులర్ గా ఇచ్చే వాటితోపాటు 550 అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేశానన్నారు. దాంతో డిసెంబర్ వరకు దరఖాస్తు చేసిన వారందరికీ వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఇచ్చామన్నారు. తాజాగా మరికొందరు రైతులు దరఖాస్తుచేసి వ్యవసాయ సర్వీసుల కోసం విన్నవిస్తున్నారని, ప్రాధాన్యత క్రమంలో ఇప్పించే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, సదాశివ, జనసేన మంజునాథ గౌడ్, పాటిల్ అజయ్, మల్లెషప్ప, రాజశేఖర్ రెడ్డి, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సందేశ్ యాత్రకు విశేష స్పందన

**పుట్టపర్తి – సూర్య వాస్తవం:** నీలకంఠాపురం నుంచి మొదలైన మహాత్మా గాంధీ సందేశ్ యాత్రకు మడకశిర ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. పార్టీలకు అతీతంగా రఘువీరా రెడ్డి చేపట్టిన యాత్రకు దేశం నలుమూలల నుంచి అభినందనలు తెలియజేస్తున్నారు. గాంధీజీ జీవన తత్వం ఆచరణాత్మక ఆదర్శవాదంగా ప్రసిద్ధి చెందింది. ఇది ప్రధానంగా సత్యం అహింస అనే రెండు మూల సూత్రాలపై ఆధారపడి ఉంది. గాంధీజీ జీవితం స్వీయ పరివర్తనకు అంకితమైన ఒక నిరంతర ప్రయాణం. స్వయంక్రమశిక్షణ, సరళత, నైతిక బాధ్యతల ద్వారా ఆయన ఆత్మసాక్షాత్కారం, అంటే దేవుని సాక్షాత్కారాన్ని, మానవ జీవితానికి పరమ లక్ష్యంగా భావించారు. గాంధీజీకి సత్యం పరమ సత్యం, అదే దేవుడు. ఆలోచనలోనే కాకుండా మాటల్లో, కార్యాలలో కూడా సత్యాన్ని ఆచరించాల్సిందే అని ఆయన విశ్వసించారు. అహింస బలహీనతకు సంకేతం కాదని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే బలవంతుల ఆయుధమని గాంధీజీ భావించారు. ఇది ద్వేషం లేకుండా, అన్ని జీవుల పట్ల ప్రేమ, కరుణను పెంపొందిస్తుంది. సత్యాగ్రహం అనేది అహింసాత్మక ప్రతిఘటన ద్వారా అన్యాయాన్ని ఎదిరించే పద్ధతి. ఇందులో సత్యాన్వేషణ, స్వయంకష్టాన్ని స్వీకరించడం ద్వారా తప్పు చేసిన వారిలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా ఉంటుంది. మన పరిసరాలలో తయారయ్యే వస్తువులను ఉపయోగించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం స్వదేశీ భావన. దీనికి గాంధీజీ చిహ్నంగా చరకా



నిలిచింది. సర్వోదయం అనేది సమాజంలో ప్రతి ఒక్కరి, ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాల అభ్యుదయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న సిద్ధాంతం. వ్యక్తులు తమ సంపదను వ్యక్తిగత సొంతంగా కాకుండా, సమాజ హితార్థం నమ్మకంగా నిర్వహించాలనే ఆర్థిక తత్వమే ట్రస్టీ షిప్. ఇది దోపిడీని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. భౌతిక విలాసాలను తిరస్కరించి, సేవాభావం, స్వీయ నియంత్రణ, మరియు "సరళ జీవనం – ఉన్నత ఆలోచన" అనే సిద్ధాంతాన్ని గాంధీజీ ప్రతిపాదించారు. శరీరం, మనసు, ఆత్మ మధ్య ఉన్న అనుబంధాన్ని గాంధీజీ గట్టిగా విశ్వసిస్తూ, ఆధ్యాత్మిక మరియు సామాజిక పురోగతికి ఆరోగ్యకరమైన, నియంత్రిత జీవన విధానం అవసరమని సూచించారు. సామాజిక సమగ్రత, పేదల అభ్యున్నతి, సామాజిక పురోగతి ప్రధాన అంశాలుగా మూడు రోజులు పాటు మడకశిర నియోజకవర్గం నీలఖంతా పురం నుంచి గాంధీ సందేశ్ యాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి ఏఐసిసి నాయకులు ఎన్ రఘువీరా రెడ్డి తెలిపారు. యాత్ర చిన్నదైనా ఈ ప్రాంతం వారికి అలాగే బయట ప్రపంచానికి ప్రేరణ కలిగించేదిగా ఉంది. ఇప్పటికే రఘు వీరారెడ్డి పాదయాత్రపై భారత్ జోడో అభియాన్ నాయకులు శ్రీ యోగేంద్ర యాదవ్, పంకజ్ పుష్కర్, సోషి లిస్ట్ పార్టీ నాయకులు సందీప్ పాండే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డా .వెన్నెల గద్దర్, సామాజిక ఉద్యమ కారిణి డా. లుబ్నా సారస్వత్, కాంగ్రెస్ సేవాదళ్ సోషియల్ మీడియా కో-ఆర్డినేటర్లు జిడి నటేష్ కుమార్, డా. ముచ్చుకోట సురేష్ బాబు, పౌర స్పందన వేదిక ప్రొ గంగంపల్లి వెంకటశివారెడ్డి యంగ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ సోనియా బేడీ, గౌతమ్ బుద్ధ అభివృద్ధి సమాఖ్య బాయినేని నాగేంద్ర ప్రసాద్, ఏఐసిసి కార్యదర్శి గిడుగు రుద్రరాజు, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జంగా గౌతమ్, ధర్మవరం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు.



## రాజీవ్ నగర్ కాలనీలో రామాలయ గోపుర నిర్మాణానికి ప్రత్యేక పూజలు



**వేంపల్లె – సూర్య వాస్తవం:** రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామాలయంలో ఆలయ గోపురం నిర్మాణానికి గురువారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల పిలుపు మేరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు, పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి, సూరి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గోపుర నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీరామునికి ప్రత్యేక అభిషేకాలు, మహా పూజలు నిర్వహించి ఆలయ గోపుర నిర్మాణం నిర్బాధంగా, సక్రమంగా పూర్తవాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం గోపుర నిర్మాణానికి సంబంధించిన పనులను ప్రారంభించారు. అనంతరం మానవతా మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ, రాజీవ్ నగర్ కాలనీలో రామాలయ నిర్మాణం భక్తుల సహకారంతో దశలవారీగా పురోగమిస్తోందని తెలిపారు. ఆలయం పూర్తయిన అనంతరం ఇది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడమే కాకుండా సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తుందని అన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యానికి ఆలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో చేపట్టిన ఈ పవిత్ర కార్యానికి తమ సంస్థ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఆలయ అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మానవత సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేకలకుంట ఎస్సీ కాలనీ స్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ

**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం జనవరి 29:** మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశాన వాటికల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రేకలకుంట పంచాయతీలోని ఎస్సీ కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక నిర్మాణానికి గురువారము భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా,ఏళ్లుగా స్మశానానికి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీ ప్రజలకు ఊరట కలగనుంది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి పెరుగు వీరయ్య భూతప్ప నాయుడు పాల్గొన్నారు. ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ టి.హరి కృష్ణ,ఈ.సి.జగన్,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున,టిడిపి కార్యకర్తలు గుజ్జు రామాంజనేయులు పుట్టాల శివ యాదవ్ గంగన్న ఓబయ్య వెంకటేష్ దాసురాజరత్నం నాగిపోగు మధు పెరుగు నాగేంద్ర తదితరులు హాజరయ్యారు. స్మశాన వాటిక నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు సంబంధిత అధికారులను కోరారు.



# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి

- జనగణనకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలని, జన గణనకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్ర వారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్... జనగణన, ఎన్ఎస్ ఎంఈ పార్కులు, ద్వారా అందించే సేవలు, అక్షర ఆంధ్ర, దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, రవాణా శాఖలో అందించే సేవలు తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లె కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... జనగణన పై జిల్లా కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది జనగణనలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను జనగణన వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచి వాట్సాప్ ద్వారా సేవలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, తదితర అంశా లలో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు. యూరియా అందుబాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు. భూముల రీ సర్వే ఫ్రీ పథకం నీటి సరఫరా మరియు వీధి దీపాలు తదితరాంశాలలో ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలపై సమీక్షించుకొని, అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రజల సంతృప్తికర స్థాయిని పెంచాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. జన గణన పై గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వాట్సాప్ ద్వారా అందుకునే సేవలను పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సేవలందించాలని, తగినంత సిబ్బంది ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ భవనం వైపు అధికారుల చూపు

- కొండపేట గ్రామాన్ని సందర్శించిన కృష్ణ బాపట్ల జిల్లా కలెక్టర్లు



**చెన్నూరు - సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత గల భోజనం అందించేందుకు కడప జిల్లాలో చేపట్టిన పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ భవనాలు నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. కడప జిల్లాలో చేపడుతున్న స్మార్ట్ కిచెన్ భవనాలను పరిశీలించి అదేవిధంగా తమ జిల్లాలో చేపట్టాలన్న విషయంపై గురువారం కృష్ణా జిల్లా కలెక్టర్, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. ఉదయం చెన్నూరు మండలం కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 38 లక్షల రూపాయలతో చేపడుతున్న స్మార్ట్ కిచెన్ భవనాన్ని సందర్శించారు. భవనం 80 శాతం పూర్తి అవ్వడంతో స్థానిక అధికారులతో మాట్లాడారు. ఇదేవిధంగా స్మార్ట్ కిచెన్లు ఏర్పాటు చేయాలన్న తలంపుతో భవనాలు పరిశీలనకు వచ్చారు. వీరితోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి. షంషుద్దీన్. కడప ఆర్డీవో. జన్ఇర్విన్. మాట్లాడుతూ భవన నిర్మాణం పూర్తయితే ఇక్కడ నుంచి చెన్నూరు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు. ప్రాథమికోన్నత పాఠశాలలు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం అందుబాటులోకి వస్తుందన్నారు. ఎమ్మార్వో. సరస్వతి. ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు. ఎంఈఓ లు గంగిరెడ్డి సునీత స్థానిక అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# పది, ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం:** మార్చిలో జరగబోవు పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో అన్యూయల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓలు 1, 2 చక్రే నాయక్ వెంకటసుబ్బయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013లో ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభించారని అప్పటినుంచి ఇప్పటివరకు పది ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో మోడల్ స్కూల్ నిలుస్తున్నాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు మోడల్ స్కూల్ ఒక వరం లాంటిదని అన్నారు. ఎంతోమంది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లు గా పలు ఎన్నో రకాల ఉన్నత ఉద్యోగాలు అధిరోహిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతమాత జెండా వందనం పాట వీక్షకులని అలరింపచేశాయి. సాంఘిక పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, రామపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , వెలుగు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ యనమల, మనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్రావతి రిజర్వాయర్ వద్ద పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు

- ఫిబ్రవరి 1న గౌతమ్ అదానీ రాక



**లింగాల క్రైం - సూర్య వాస్తవం:** ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ పర్యటన ఖరారు కావడంతో లింగాల మండలంలోని చిత్రావతి రిజర్వాయర్ ప్రాంతం ఒక్కసారిగా పోలీసుల పహారాలోకి వెళ్లింది. ఫిబ్రవరి 1, 2026న చిత్రావతి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

**క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన**

ఈ పర్యటనను పురస్కరించుకుని గురువారం పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి. రమణ లింగాల ఎస్ఐ జగదీష్, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య మండలంలోని పార్నపల్లి గ్రామం వద్ద ఉన్న చిత్రావతి డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తీసుకున్న ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. అతిథుల రాక, వాహ నాల రాకపోకలకు సంబంధించి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తుల సంచారం లేకుండా చూడాలని స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీ నాయక్ మాట్లాడుతూ, దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్త వస్తున్న నేపథ్యంలో భద్రతా పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకి దించుతున్నట్లు వివరించారు. ఈ కార్య క్రమంలో లింగాల మండల పోలీసు సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కానాల మల్లికార్జున్ రెడ్డి




**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు నూతనంగా ఎన్నికైన పార్లమెంటు జిల్లా అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడించారు ఈ అంశాల పట్ల గౌరవ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన వారిలో రేకులకుంట టిడిపి నాయకులు, పుట్టాల శివ ఉన్నారు.

# ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో అభ్యంత్ 2కె 26 షెడ్యూల్ విడుదల



- ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీలో నిర్వహించనున్న అభ్యంత్ 2కె 26 కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా గురువారం అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యంత్ 2కె 26 కార్యక్రమం మార్చి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు తమ ఆలోచనలు, నూతన సృజనాత్మకతను ప్రదర్శనల రూపంలో ప్రదర్శించనున్నారు. అలాగే ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు, వారికి స్ట్రెస్ ఫ్రీ వాతావరణాన్ని కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. పవన్ కుమార్ ను నియమించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ జి. రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ శరవన్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అరుణ్ కుమార్ రెడ్డి, పీఆర్వో డాక్టర్ తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు



- నేడు ఎంపీడీవో కార్యాలయంలో 'ప్రజాదర్బార్'

**కనేకల్ - సూర్య వాస్తవం:** రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు. కనేకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనుండగా, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీల రూపంలో సమస్యలనుస్వీకరించనున్నారు. భూ సంబంధిత సమస్యలు, పింఛన్లు, గృహనిర్మాణం, తాగునీరు, విద్యుత్, రహదారులు, సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులు, వినతిపత్రాలను సమర్పించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు తగిన వసతులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. అందిన అర్జీలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈకార్యక్రమానికిసంబంధించిన ఏర్పాట్లను తహసిల్దార్

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )